TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం
ఇది విశ్వసనీయత, విధేయత మరియు
సమగ్రతను పెంచుతుంది.



ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 60 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . ఆదివారం 18 జనవరి 2026 వెల 4:00

## పాలమూరులో సాగునీటి ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ పాలన ఫలితమే : సిఎం రేవంత్






**మహబూబ్‌నగర్, జనవరి 17 (నిజాయితి) :**
పాలమూరు ప్రాంతంలో అమలులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వాల కృషి ఫలితమేనని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాలు జిల్లాను నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు.
మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం చిట్టెబోయినపల్లి గ్రామంలో శనివారం ట్రిపుల్ ఐటీ భవనం నిర్మాణానికి సీఎం భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో పాలమూరు శ్రామికుల శ్రమ వెలకట్టలేనిదని పేర్కొన్నారు.
సాగునీటి ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మంజూరయ్యాయని, పాలమూరు ప్రాజెక్టుకు 2013లోనే అనుమతి లభించిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలని ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. సంగంబండ వద్ద బండ పగులగొట్టడానికి అవసరమైన రూ.12 కోట్లను కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని, తాను సీఎం అయ్యాక ఆ నిధులు విడుదల చేశామని చెప్పారు.
మక్తల్, కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టుల వల్ల ప్రభావితమైన రైతులకు నూరు శాతం పరిహారం అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. జూరాల వద్ద కొత్త వంతెనను ప్రజలకు అందించామని గుర్తు చేశారు. గత ముఖ్యమంత్రి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేలను ఫామ్ హౌస్‌లోకి కూడా రానివ్వలేదని విమర్శించారు.
సభలోకి వచ్చి కేసీఆర్ చర్చలో పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్‌లోనే ఐఐఎం ను కూడా స్థాపిస్తామని ఆయన ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ, మల్లు రవి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, జె. అనిరుధ్ రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, తూడి మేఘారెడ్డి, కూచుకుళ్ల రాజేష్, వీర్ల శంకర్, టి. రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ డి. జానకి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారు

- 21 మున్సిపాలిటీల్లో ఎస్టీలకు 5, ఎస్సీలకు 17, బీసీలకు 38 చైర్‌పర్సన్ పదవుల కేటాయింపు
- మహిళలకు 50 శాతం రిజర్వేషన్ల కేటాయింపు
- మహిళా జనరల్‌కు హైదరాబాద్ కార్పొరేషన్ కేటాయింపు

**హైదరాబాద్, జనవరి 17 (నిజాయితి) :**
తెలంగాణలో కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారు 121 మున్సిపాలిటీల్లో ఎస్టీలకు 5, ఎస్సీలకు 17, బీసీలకు 38 చైర్‌పర్సన్ పదవుల కేటాయింపు
మహిళలకు 50 శాతం రిజర్వేషన్ల కేటాయింపు
మహిళా జనరల్‌కు హైదరాబాద్ కార్పొరేషన్ కేటాయింపు
తెలంగాణ రాష్ట్రంలోని కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. 121 మున్సిపాలిటీల్లో ఎస్టీలకు 5, ఎస్సీలకు 17, బీసీలకు 38 మున్సిపల్ చైర్‌పర్సన్ పదవులను కేటాయించారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఈ మేరకు మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

**వివిధ కార్పొరేషన్‌లకు ఖరారు చేసిన రిజర్వేషన్లు**

వివిధ కార్పొరేషన్‌లకు ఖరారు చేసిన రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్‌కు ఎస్టీ జనరల్, రామగుండం కార్పొరేషన్‌కు ఎస్సీ జనరల్, మహబూబ్ నగర్ కార్పొరేషన్ బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్ బీసీ జనరల్, కరీంనగర్ కార్పొరేషన్ బీసీ జనరల్, జీహెచ్ఎంసీ మహిళ జనరల్, గ్రేటర్ వరంగల్ జనరల్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్ కార్పొరేషన్‌లలో మహిళ జనరల్‌ను ఖరారు చేశారు.

## పశ్చిమబెంగాల్ ప్రజల రక్షణ కోసం మేము నిలబడతాం: మోడీ




**పశ్చిమ బెంగాల్, జనవరి 17 (నిజాయితి) :**
పశ్చిమ బెంగాల్: డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే.. పశ్చిమ్ బెంగాల్ అభివృద్ధి సాధ్యం అని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. అసోం, పశ్చిమ్ బెంగాల్ కు పూర్వ గౌరవం సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా మోడీ పశ్చిమ బెంగాల్ లో ప్రసంగించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలున్నాయని తెలియజేశారు. జూట్ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ సారి పశ్చిమబెంగాల్ లో బిజెపి గెలుస్తుందని, అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తుందని అన్నారు. జూట్ రైతులకు మరింత ప్రోత్సాహం, గ్యారెంటీ ఇస్తున్నానని.. జనపనారకు ఇచ్చే మద్దతు ధరను రెండింతలు చేశామని మోడీ పేర్కొన్నారు. 11 ఏళ్లుగా జనపనార రైతులను ఆదుకుంటున్నామని, టిఎంసి పాలనలో ప్రజల ఆస్తులు, ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.
మమత బెనర్జీ ప్రభుత్వం అక్రమ వలసలను ప్రోత్సహిస్తోందని, అక్రమంగా వలస వచ్చిన ప్రతి ఒక్కరినీ వెనక్కి పంపాలని అధికారులకు సూచించారు. బెంగాల్ ప్రజల రక్షణ కోసం తాము నిలబడతామని, అక్రమ చొరబాటుదారుల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొరుగు దేశాల్లో హిందువులపై దాడులు జరుగుతున్నాయని, పొరుగు దేశాల్లోని హిందూ శరణార్థులకు మనం రక్షణ కల్పిస్తున్నామని అన్నారు. శరణార్థుల కోసమే పౌరసత్వ సవరణ చట్టం తెచ్చామని, మీరు వేసే ఒక్క ఓటు పశ్చిమబెంగాల్ రాతను మారుస్తుందని జోస్యం చెప్పారు. మీరు బిజెపికి ఓటు వేస్తే పశ్చిమబెంగాల్ కు పూర్వ వైభవం వస్తుందని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.

## రిపబ్లిక్ డే వేడుకలు.. దాడులకు ఉగ్రమూకల కుట్ర..



**న్యూఢిల్లీ, జనవరి 17 (నిజాయితి) :**
జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలే లక్ష్యంగా దేశ రాజధాని ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా దాడులకు ఉగ్రమూకలు కుట్ర చేస్తున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా ఉన్న ఉగ్ర సంస్థలు రిపబ్లిక్ డే రోజున దాడులకు ప్రయత్నించవచ్చని తెలిపాయి. దేశ అంతర్గత భద్రతను దెబ్బ తీసేందుకు ఖలిస్థానీ, ఇతర రాడికల్ హ్యాండ్లర్లు స్థానిక గ్యాంగ్‌స్టర్లను ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నాయి. హరియాణా, పంజాబ్, ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్‌లలో ఉగ్ర నెట్‌వర్క్ విస్తరిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపాయి. గతేడాది ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు జరిగిన నేపథ్యంలో నిఘా వర్గాల హెచ్చరికలపై అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీ సహా ఇతర ప్రముఖ నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేశారు.

## యుద్ధం ముగియలేదు - ఇప్పుడే ప్రారంభమైంది: ఉద్ధవ్ థాకారే



**మహారాష్ట్ర, జనవరి 17 (నిజాయితి) :**
మహారాష్ట్రలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయంతో తమను నిర్వీర్యం చేశావంని భావిస్తున్న బీజేపీ నేతలకు అది ఎప్పటికీ సాధ్యం కాదని శివసేన (యుబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే స్పష్టం చేశారు. యుద్ధం ఇప్పుడే మొదలైందని, ఇది ముగింపు కాదని ఆయన ఉద్ఘాటించారు. బీజేపీ కుట్రలను త్వరలోనే బయటపెడతామని అన్నారు. ముంబైలో శివసేన (యూబీటీ) నుంచి మేయర్‌ను నియమించాలనేది తన కల అని, అదే నెరవేరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని ఆకాంక్షించారు.

స్థానిక ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే బీజేపీ గెలుపొందిందని ఉద్ధవ్ థాకరే ఆరోపించారు. కుట్రపూరితంగా, అక్రమంగా విజయం సాధించిందని దుయ్యబట్టారు. ముంబైని పూర్తిగా తాకట్టు పెట్టాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ఎన్నికల్లో తమ పార్టీ 64 స్థానాలను కైవసం చేసుకుందని గుర్తు చేశారు. 227 స్థానాలున్న బీఎంసీలో బీజేపీ 89 స్థానాలు, శివసేన (షిండే) 27 స్థానాలు, ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) 64 స్థానాల్లో విజయం సాధించాయి.

## రెహమాన్ వివాదాస్పద వ్యాఖ్యలు..



**ముంబయి, జనవరి 17 (నిజాయితి) :**
ప్రముఖ సంగీత దర్శకుడు ఎఆర్ రెహమాన్ రీసెంట్‌గా చేసిన వ్యాఖ్యలు తీవ్ర సంచలనానికి దారి తీశాయి. బాలీవుడ్‌లో తనకు అవకాశాలు రావడం లేదని.. అందుకు మతపరమైన అంశం కూడా కారణం అయి ఉండొచ్చు కానీ.. తాను ఆ కోణంలో ఆలోచించడం లేదంటూ రెహమాన్ రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై పలువురు సెలబ్రిటీలు రియాక్ట్ అయ్యారు. 'అవి డేంజరస్ కామెంట్స్' అని రచయిత్రి శోభా డే మండిపడ్డారు. ప్రముఖ స్క్రీన్ రైటర్ జావేద్ అక్తర్ కూడా ఈ వ్యాఖ్యలపై స్పందించారు. "రెహమాన్‌కు బాలీవుడ్‌లో అవకాశాలు రాకపోవడానికి మతం కారణమని నేను అనుకోవడం లేదు. ముంబైలో చాలా మందికి రెహమాన్ అంటే గౌరవం ఉంది. అంతర్జాతీయ ప్రాజెక్టులతో ఆయన బిజీగా ఉంటున్నారని, విదేశాల్లో ఆయన నిర్వహించే ప్రోగ్రామ్స్ ఎక్కువ సమయం తీసుకుంటున్నాయని అందుకే తమ ప్రాజెక్టులకు ఆయన అందుబాటులో ఉండరేమో అని ఇక్కడ మేకర్స్ అనుకోవచ్చు. పైగా తొలి నుంచి రెహమాన్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్. అందుకే చిన్న నిర్మాతలు ఆయన్ను సంప్రదించలేకపోవచ్చు. కమ్యూనిటీ కారణంగానే ఆయనకు అవకాశాలు తగ్గుతున్నాయనే దాన్ని నేను నమ్మను" అని జావేద్ అన్నారు. ఇదే అంశంపై సింగర్ షాన్ మాట్లాడుతూ.. "ఇక్కడ మతపరమైన కోణం ఉందని నేను అనుకోవడం లేదు. ఒకవేళ అదే కారణమైతే.. కొందరు హీరోలు ఇప్పుడు స్టార్ హీరోలుగా ఉండేవారు కాదు కదా" అని అభిప్రాయపడ్డాడు.

ఆదివారం
జనవరి 18, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



## వర్కింగ్ రోజున తాళం వేసిన అంగన్వాడి కేంద్రం



**తెల్కపల్లి, జనవరి 17 (నిజాయితి) :**
తెలకపల్లి మండల పరిధిలోని నడిగడ్డ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం వర్కింగ్ రోజున తాళం వేసి ఉండటం తీవ్ర విమర్శలకు దారితీసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని దినాల్లో నిరంతరంగా పనిచేయాల్సిన అంగన్వాడి కేంద్రం మూసి ఉండటంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
ఉదయం నుంచే పిల్లలను తీసుకుని వచ్చిన తల్లిదండ్రులు కేంద్రం తాళం వేసి ఉండటాన్ని గమనించి నిరాశకు గురయ్యారు. పిల్లలకు అందాల్సిన పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య పూర్తిగా నిలిచిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
అంగన్వాడి కేంద్రం ఇలానే తరచుగా మూసి ఉంటోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అంగన్వాడి సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణమని వారు విమర్శించారు.
ఈ ఘటనపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యే భవిష్యత్తుకు బంగారు బాట.!

## - ఐఐఐటీ శంకుస్థాపనలో సీఎం రేవంత్

**మహబూబ్‌నగర్, జనవరి 17 (నిజాయితి) :**
బూర్గుల రామకృష్ణారావు గారి తరువాత 75 ఏళ్లకు మహబూబ్‌నగర్ జిల్లాకు ముఖ్యమంత్రి అవకాశం రావడం చారిత్రక ఘట్టమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఐఐఐటీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాను విద్యా, ఇరిగేషన్ రంగాల్లో రాష్ట్రానికి మోడల్‌గా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. సమాజంలోని పేదరికం, వెనుకబాటు వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం విద్య ద్వారానే సాధ్యమని సీఎం పేర్కొన్నారు. భాషా పరిజ్ఞానం పెంచుకోవాలని, పట్టుదలతో కష్టపడి పనిచేస్తే ఏ స్థాయికైనా చేరుకోవచ్చని యువతకు సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని మారుమూల గ్రామం నుంచి వచ్చిన నేను 17 ఏళ్లలో జడ్పీటిసి అయ్యి ముఖ్యమంత్రి అయ్యానని, మంత్రి పదవి లేకపోయినా ప్రజల ఆశీర్వాదంతో ఈ స్థాయికి చేరుకున్నానని గుర్తు చేశారు. గతంలో భూమిలేని నిరుపేదలు, ఆదివాసీలు, గిరిజనులు, దళితులకు భూములు పంపిణీ జరిగాయని సీఎం గుర్తుచేశారు. నేడు పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలన్నా భూమి కొరత ఉన్న పరిస్థితి ఉందని, అందువల్ల పేదలకు ముందుకు వెళ్లే మార్గం చదువే అని స్పష్టం చేశారు. విద్యకే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని ప్రకటించిన సీఎం, రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు అన్ని రకాల విద్యా సంస్థలను తీసుకొస్తామని, చదువు వల్లే అవకాశాలు వస్తాయని, భవిష్యత్తు కూడా విద్య మీదే ఆధారపడి ఉంటుందని చెప్పారు. నిబద్ధత లేని చదువు జీవితానికి ఉపయోగపడదని, చదువే సమాజంలో గౌరవాన్ని తీసుకువస్తుందని అన్నారు. సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఏడాది లోపే ఐఐఐటీ భవనాన్ని పూర్తి చేస్తామని సీఎం వెల్లడించారు. చివరగా ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు.

## మక్తల్ పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ప్రారంభం



**మక్తల్, జనవరి 17 (నిజాయితి):**
మక్తల్ పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ప్రారంభం అయిన సందర్భంగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సంబరాల్లో పాల్గొన్నారు. బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ ప్రజలతో పాటు వారు జాతీయ జెండా పట్టుకొని టపాకాయలు కాల్చి సంబరాల్లో పాలుపంచుకున్నారు. మక్తల్ ప్రజల చిరకాల స్వప్నం సాకారం అయిన వేళ ఆయన ఆనందం వ్యక్తం చేశారు.
రాష్ట్ర ఏర్పాటు అయినప్పటి నుండి మక్తల్ ను నియోజకవర్గ కేంద్రం గా ప్రకటించినప్పటికీ ఇక్కడ కోర్ట్ ప్రారంభం ఆలస్యమైందని, ఇన్ని ఏళ్ళ తర్వాత ఇప్పుడు కోర్ట్ కార్యకలాపాలు స్టార్ట్ కావడం సంతోషకరమన్నారు.

70 ఏళ్ళ తర్వాత మక్తల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే గా స్థానికుడే ఎన్నిక కావడంతోనే ఇది సాధ్యమైందని మంత్రిని ప్రజలు అభినందించారు. కోర్ట్ ప్రారంభానికి భవనం లేక పోవడం తో మంత్రి తన క్యాంపు కార్యాలయాన్ని ఇవ్వడం పట్ల నియోజకవర్గ ప్రజలు ప్రశంసల జల్లు కురిపించారు.
కోర్ట్ ప్రారంభం సందర్భంగా హై కోర్ట్ సీనియర్ న్యాయవాది ప్రకాష్ రెడ్డి ద్వారా మంత్రి వాకిటి శ్రీహరి కోర్ట్ కు ఒక జ్ఞాపికను బహూకరించారు.

## తెలుగుదనం ఉట్టిపడే సంక్రాంతి ముగ్గు మహిళా కానిస్టేబుల్ ప్రతిభ




**సంగారెడ్డి, జనవరి 17 (నిజాయితి) :**

**సంప్రదాయం సామాజిక బాధ్యతల సమన్వయం**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సంక్రాంతి ముగ్గు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో సుందరంగా అలంకరించారు.

**అవగాహనతో కూడిన ముగ్గులు**

ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం, చైనా మాంజా ప్రాణాలకు ముప్పుగా మారుతున్న తీరు, మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశాలను ప్రతిబింబించే చిత్రాలతో ముగ్గులు రూపొందించి ప్రజల్లో అవగాహన కల్పించారు.

**మహిళా కానిస్టేబుల్ ప్రతిభ**

తెలుగుదనం ఉట్టిపడేలా జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ వనజ ఈ ముగ్గును అందంగా అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయం సామాజిక బాధ్యతను మేళవించిన విధంగా ముగ్గు రూపొందించారు.

**సాంస్కృతిక విలువల ప్రోత్సాహం**

సంప్రదాయ పండుగల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు, సమాజంలో సాంస్కృతిక విలువలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

# సర్పంచ్‌లకు శిక్షణ తరగతులు

## కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల, జనవరి 17 (నిజాయితి) :**
జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు గ్రామ పరిపాలన,అభివృద్ధిపై అవగాహన కల్పించడానికి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు పరిపాలనపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ శిక్షణలో పంచాయతీ రాజ్ చట్టం2018, గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు సర్పంచ్‌ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని ఎర్రవల్లిలోని రెసిడెన్షియల్ 10వ పోలీస్ బెటాలియన్‌లో అయిదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనునట్లు తెలిపారు. మొదటి దశ (స్పెల్ I) శిక్షణ కార్యక్రమాలు మూడు బ్యాచులుగా జనవరి 19 నుంచి జనవరి 23 వరకు ఎర్రవల్లిలోని 10వ పోలీస్ బెటాలియన్‌లో నిర్వహించనునట్లు తెలిపారు. బ్యాచ్-1 లో గద్వాల్ (28 గ్రామ పంచాయతీలు), కేటీ దొడ్డి (23 గ్రామ పంచాయతీలు) మండలాల నుంచి మొత్తం 51 గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు గంగా1 హాల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.బ్యాచ్-2 లో మల్దకల్ (25 గ్రామ పంచాయతీలు), గట్టు (27 గ్రామ పంచాయతీలు) మండలాల నుంచి 52 గ్రామ పంచాయతీలు గోదావరి2 హాల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.బ్యాచ్-3 లో ధరూర్ (28 గ్రామ పంచాయతీలు),వడ్డేపల్లి (10 గ్రామ పంచాయతీలు), ఉండవెల్లి (15 గ్రామ పంచాయతీలు) మండలాల నుంచి 53 గ్రామ పంచాయతీలు కృష్ణ3 హాల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఈ శిక్షణలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

రెండో దశ (స్పెల్ II) శిక్షణ కార్యక్రమాలు రెండు బ్యాచులుగా ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. బ్యాచ్ -1 లో అయిజ (28 గ్రామ పంచాయతీలు), ఇటిక్యాల (14 గ్రామ పంచాయతీలు), రాజోలి (11 గ్రామ పంచాయతీలు) మండలాల సర్పంచ్‌ల మొత్తం 53 మంది గంగా1 హాల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.మనోపాడు (17 గ్రామ పంచాయతీలు),అలంపూర్ (14 గ్రామ పంచాయతీలు), ఎర్రవల్లి (15 గ్రామ పంచాయతీలు) మండలాల సర్పంచ్‌ల మొత్తం 46 మంది గోదావరి-2 హాల్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ శిక్షణలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. సంబంధిత మండలాలకు చెందిన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు తప్పనిసరిగా హాజరై ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలోని 3మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల ఖరారు

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్, జనవరి 17 (నిజాయితి) :**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదవత్ సంతోష్ అన్నారు. శనివారం సాయంత్రం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... జిల్లాలోని నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులు, కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలో 19 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళ, జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉలిగేపల్లి గ్రామంలో సీజన్ 2 క్రికెట్ లీగ్ నేడు ముగింపు



**గద్వాల, జనవరి 17 (నిజాయితి) :**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఉలిగేపల్లె గ్రామంలో సీజన్ 2 క్రికెట్ లీగ్ నేడు ముగింపు మరియు నిన్న జరిగిన ఫైనల్ మ్యాచ్ తో అత్యంత రసవంతంగా నిలిచింది ఫైనల్ కోర్లో సంజీవరావు కింగ్స్ జట్టు, గాడ్ ఆఫ్ హనుమాన్ జట్టుపై విజయం సాధించి సీజన్ చాంపియన్గా నిలిచింది. ఈ క్రికెట్ విజేతలకు సంజీవరాయ కింగ్స్ జట్టుకు ప్రథమ బహుమతి 10016/- రూపా యలు గ్రామ సర్పంచ్ కుమ్మరి లక్ష్మి తిప్పన్న అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవర్ధన్,జెసిబి నాగేష్, పోలీస్ తిమ్మప్ప,పి.రవి, కుమ్మరి తిమ్మప్ప,తిమ్మప్ప, మరియు గ్రామ పెద్దలు పాల్గొని జట్లను అభినందించారు. గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

## భయంతో కాదు బాధ్యతతో ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : తెల్కపల్లీ ఎస్ఐ



**తెల్కపల్లి, జనవరి 17 (నిజాయితి) :**
“అరైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా తెల్కపల్లి మండలం పెద్దూర్ గ్రామం ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెల్కపల్లి ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ... రోడ్ సేఫ్టీ అంటే కేవలం నియమాలు కాదు జీవితాల రక్షణ, ఒక క్షణం ప్రమాదం జీవితకాల బాధ అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రధానం అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి, ఇవే ప్రాణరక్షకాలు, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం ఆయన వివరించారు. రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది. రోడ్ సేఫ్టీ పోలీసుల బాధ్యత మాత్రమే కాదు ప్రతి ఒక్కరి బాధ్యత, పిల్లలకు రోడ్ సేఫ్టీ నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని వారు తెలియజేశారు. ప్రమాదం జరిగిన తర్వాత కాదు జరగకుండా చూడాలి, బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించడమే లక్ష్యం అని ఆయన ముఖ్యంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు గ్రామ యువకులు మరియు పోలీస్ సిబ్బంది ఎం.రేణయ్య, ఎ.గౌతమ్,ఆర్. వెంకటేష్ , ఎం.శ్రీను, కె.ఆనంద్ పాల్గొన్నారు.

TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
ఆదివారం, జనవరి 18, 2026


# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ట్రాన్స్‌జెండర్లు.



**నాగర్‌కర్నూల్, జనవరి 17 (నిజాయితీ) :**
మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు నామినేటెడ్ పదవులు కేటాయించే అంశాన్ని రాష్ట్ర కేబినెట్‌లో త్వరలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రకటించడంతో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ట్రాన్స్‌జెండర్లు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.
మీడియాతో మాట్లాడిన ట్రాన్స్‌జెండర్లు కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వం తమ సమాజాన్ని గుర్తించి, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. మహిళలు, పురుషులతో సమానంగా తమను చూస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్లు శివానీ, నికిత, నిషా, జానకి, అంజలి, ఉమా, శ్వేత, గంగా, రాణి తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే పర్యటన



**నాగర్‌కర్నూల్, జనవరి 17 (నిజాయితీ) :**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని పలు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
వార్డులోని పర్యటించి, ఇటీవల పూర్తయిన నూతన రహదారులు మరియు డ్రైనేజీ పనులను పరిశీలించారు.
అనంతరం రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు దెబ్బతిన్న పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే, తక్షణమే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.
ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు ,మాజీ కౌన్సిలర్స్ , మున్సిపల్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 15 మంది నూతన ల్యాబ్ టెక్నీషియన్ లకు విధుల నియామక ఉత్తర్వులు జారీ ....

- జిల్లాలో అన్ని పి.హెచ్.సి లలో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు భర్తీ.
- మెరుగైన పరీక్షలు, ప్రజా ఆరోగ్య సేవలకు తోడ్పాటు కావాలి.
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.రవికుమార్.



**నాగర్‌కర్నూల్, జనవరి 17 (నిజాయితీ) :**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పరీక్ష ద్వారా ఎంపికైన ల్యాబ్ టెక్నీషియన్లు 15 మంది నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేయుటకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో విధులలో చేరుటకు రిపోర్టు చేశారు. కొత్తగా నియమితులైన ల్యాబ్ టెక్నీషియన్స్ కి వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులలో చేరుటకు నియామక ఉత్తర్వులు శనివారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.రవికుమార్ అందజేశారు. గ్రామీణ మరియు ట్రైబల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 15 మంది ల్యాబ్ టెక్నీషియన్ కొత్తగా చేరడంతో మూత్ర రక్త పరీక్షలకు కొరత తీరినదని అన్నారు. నూతనంగా ఎంపికైన ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగులను ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవ అందించుటకు తోడ్పాటు కావాలని ఆయన కోరారు. గిరిజన గ్రామీణ ప్రాంతాలలో ల్యాబ్ టెక్నీషియన్ల కొరత తీరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది భరత్ కుమార్ ల్యాబ్ టెక్నీషియన్ సంఘ జిల్లా అధ్యక్షులు పి. కళ్యాణ్,రేనయ్యా, నూతన ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్య మాస చతుర్దశి నాడు నాడు శాస్త్రోక్తంగా శ్రీశనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు...



**నాగర్‌కర్నూల్, జనవరి 17 (నిజాయితీ) :**
శ్రీ విశ్వవాసు సంవత్సరం పుష్య మాసం కృష్ణపక్షం అమావాస్య ముందు చతుర్దశి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహ దోష నివారణకు స్వామి వారికి తిలతైలా అభిషేకలు భక్తితో వైభవంగా జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శనీశ్వర స్వామి జన్మ నక్షత్రం పుష్యమి కావడంతో ఈ పుష్య మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈపుష్య మాసం అదేవిధంగా పుష్యమి నక్షత్రం ఉన్న రోజు, అమావాస్య రోజు స్వామివారిని కోలవడం ఇంకా విశేష ఫలితం ప్రాప్తి ఇస్తుందన్నారు. స్వామివారినీ ఇష్టమైన నువ్వుల నూనె,నువ్వులు బెల్లము,జమ్మి ఆకు,నల్లని వస్త్రాలు,నీలిరంగు జిల్లేడు పూలతో పూజించడంతో, దానం చేయడంతో స్వామివారి అనుగ్రహం ప్రాప్తిస్తుందని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు, దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. పరమశివుని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అనంతరం భక్తులకు వేదఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్,ప్రభాకరచారి, పుల్లయ్య,అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

- ప్రభుత్వ పాఠశాలలో చదివి సీఎం అయ్యాను.
- తెలంగాణ విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ లు కావాలి.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- ట్రిబుల్ ఐ టీ. కి భూమి పూజ,విద్యార్థులతో ముఖాముఖి





**మహబూబ్‌నగర్. జనవరి 17 (నిజాయితీ) :**
విద్యతోనే మార్పు సాధ్యం అని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉందని, తెలంగాణ విద్యార్థులు ఐ ఏ ఎస్ లు, ఐ పి ఎస్ లు కావాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. అనాడు ఉమ్మడి జిల్లా నుంచి బూర్గుల రామకృష్ణ తొలి ముఖ్యమంత్రి అయ్యారని, మళ్ళీ 75 సంవత్సరాల తర్వాత మన జిల్లా కు సీఎం గా అవకాశం వచ్చిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం చిట్టె బోయిన పల్లి వద్ద గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశు సంవర్ధక,పాడి అభివృద్ధి,మత్స్య, .క్రీడలు,యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, ఎంపీలు డీకే అరుణ, మల్లు రవి, మహబూబ్ నగర్, జడ్చర్ల ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి తో కలిసి రూ. 200 కోట్ల వ్యయంతో చేపట్టే ట్రిబుల్ ఐటీ క్యాంపస్ భవన నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన చేశారు. అక్కడే విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ స్టాల్ లను సీఎం, మంత్రులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సీఎం ముఖాముఖీ నిర్వహించారు. ట్రిబుల్ ఐటీ విద్యార్థులు పార్థసారధి రెడ్డి, శ్రీవిద్య, జెడ్పీ పాఠశాల విద్యార్థినులు ఆరాధ్య, ఉజ్వల, అఫ్సాన్ లు మహబూబ్ నగర్ జిల్లా లో ట్రిబుల్ ఐటీ కళాశాలను నిర్మించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్య పట్ల ముఖ్యమంత్రిగా మీరు చూపిస్తున్న శ్రద్ధగా సదా కృతజ్ఞతలశీ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తరపున జిల్లా ఇన్ ఛార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ విద్యార్థులతో ముచ్చటించి వారి వారి జీవిత ఆశయాలు లక్ష్యాలను అడిగి తెలుసుకుని అభినందించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి సీఎం మాట్లాడారు.
దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ కు ప్రాధాన్యత ఇచ్చారు. అందులో భాగంగానే నాగార్జున సాగర్,శ్రీశైలం, ఎస్.ఆర్. ఎస్పి ల నిర్మాణం జరిగింది. ఆయన స్ఫూర్తితో నేను కూడా ఎడ్యుకేషన్, ఇరిగేషన్ పై దృష్టిపెట్టాను. ఎడ్యుకేషన్ ఈజ్ గోయింగ్ టు సాల్వ్ యువర్ ప్రాబ్లం.. ఇరిగేషన్ ఈజ్ గోయింగ్ టు సాల్వ్ యువర్ ఫుడ్ ప్రాబ్లం అని తెలిపారు. లాంగ్వేజ్ ఈజ్ ఏ కమ్యూనికేటివ్ వెపన్.. నాలెడ్జ్ సంథింగ్ ఫ్రమ్ యు కెన్ కమ్యూనికేషన్.. లాంగ్వేజ్ ఈస్ కమ్యూనికేషన్.. బట్ నాలెడ్జ్ క్రియేట్ ఎనీ థింగ్ అని పేర్కొన్నారు. జీవితంలో ఎదగాలంటే కష్టపడడం, భాష రావడం, అవగాహన కావాలి. జ్ఞాన సంపద పెంచుకోవాలి. ముఖ్యంగా చిత్తశుద్ధి, పట్టుదల ఉండాలి అని సీఎం సూచించారు.
మిడ్జిల్ మండలం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న నేను మొట్టమొదటిసారి ప్రజా జీవితంలోకి ఎంటర్ అయింది ఇక్కడనే. మిడ్జిల్ మండలం జిల్లా పరిషత్ మెంబర్ గా 2006. 2006లో జడ్పిటిసి 2007లో ఎమ్మెల్సీ, 2009లో ఎమ్మెల్యే, 2014లో మళ్ళీ ఎమ్మెల్యే, 2019లో పార్లమెంట్ సభ్యుడిగా 2023లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 17 సంవత్సరాలలో భారత దేశంలో ఉన్న అన్ని చట్టసభలలో పని చేశాను. జిల్లా పరిషత్ లో పనిచేసినా.. శాసనమండలిలో అనుభవమున్నది. శాసనసభ్యుడుగా, పార్లమెంట్ సభ్యుడుగా అనుభవం ఉన్నది. సరాసరిగా ఏ మంత్రి బాధ్యత చేపట్టకపోయినా ఈరోజు పెద్దలందరి సహకారంతోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడవ సంవత్సరంలో నా బాధ్యతను నిర్వహిస్తున్నా. దీనికి ప్రధానమైన కారణము ప్రజలకు ఏదైనా చేయాలి అవకాశం వచ్చినప్పుడు ప్రజలకు మేలు జరిగే విధంగా ఆలోచన చేయాలి ప్రపంచంతో పోటీ పడాలి అనే ఆలోచన.. మనకు ఏ విజ్ఞత ఉండాలి ఏ విజ్ఞానం ఉండాలి అనే దానిమీద ఆలోచన చేసి ఈ రోజు తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నా. ఈ విషయంలో నేను ఇచ్చే సూచన ఒక్కటే. స్వతంత్రం వచ్చినప్పుడు జామిందార్ల దగ్గర జాకీర్దారుల దగ్గర భూస్వాముల దగ్గర లక్షల ఎకరాల భూములు ఉన్నాయి. ఆనాడు ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు అగ్రికల్చర్ సీలింగ్ తీసుకొచ్చి లక్షలాది ఎకరాల భూములను ప్రభుత్వం తీసుకొని ఆదివాసీలకు బలహీన వర్గాలకు భూమిలేని నిరుపేదలకు గుర్తింపు గౌరవమే భూమి అని చెప్పి అసైన్మెంట్ పట్టాల పేరు మీద లేకపోతే పోడు భూముల పట్టాల పేరు మీద ఆదివాసులకు దళితులకు భూములు ఇచ్చారు. ఇల్లు లేని వాళ్లకు స్థలాలు ఇచ్చారు. ఈరోజు ప్రభుత్వం దగ్గర పంచడానికి భూమి లేదు మీరందరూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమి పేదలకు పంపకాలు జరిగిపోయినప్పుడు ఏమైనా చేయాలంటే, పేదలకు ఇళ్ల పట్టాలి ఇవ్వాలంటే చాలా కష్టమైన పరిస్థితి. ఈరోజు ప్రభుత్వం వైపు నుంచి భూముల ఆశించడమో ఇతర ఏదైనా ఆర్థికంగా ఆశించకంటే మా ప్రభుత్వం ఇవ్వగలిగింది విద్యనే.
విద్య ఒక్కటే మీ జీవితాలను మారుస్తుంది. విద్య ఒక్కటే మీ తల్లిదండ్రులను ఆత్మగౌరంతో తలెత్తుకునే విధంగా సమాజంలో నిలబెడుతుంది. విద్య రాని వాడు వింత పశువు అని ఎప్పుడో పెద్దలు చెప్పేది. ఈరోజు సమాజంతోని పోటీ పడాలి అని అంటే ఈ సమాజంలో అభివృద్ధి చెందిన పౌరులుగా మీకు గుర్తింపు రావాలి అని అంటే మీరు విద్యలో రాణించాలి. అందుకే ఈ రోజు విద్యనే ప్రథమ ప్రాధాన్యత కింద మా ప్రభుత్వం తీసుకొని ముందుకెళు ంది. ఎడ్యుకేషన్ ఇస్ మై టాప్ ప్రయారిటీ అందుకే ఈరోజు ఒక్క ట్రిబుల్ ఐటీ యే కాదు, ఇంజనీరింగ్ కాలేజ్, లా కాలేజ్ కూడా ఈరోజు పాలమూరు యూనివర్సిటీలో మహబూబ్ నగర్ జిల్లాకు ఇవ్వడం జరిగింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విత్ 25 ఎకరాల్లో క్యాంపస్ కు 200 కోట్లు కేటాయించడం జరిగింది. ఇంతకు ముందు వేదిక మీద ప్రిన్సిపల్ సెక్రటరీని కలెక్టర్ ని, ఎస్పీని చూశాం. ఈరోజు వాళ్ళ నేపథ్యము ఊర్లో ఉన్న భూమి కాదు వాళ్ళ నేపథ్యం వాళ్ళ చదువు. చదువు ఉంది కాబట్టే దామోదర్ రాజు నరసింహ వాళ్ళ ఫాదర్ మంత్రి. దామోదర రాజనర్సింహ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో నుంచి ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ చదువుకున్నాడు కాబట్టి ఇంటరాక్ట్ అవుతున్నాడు. ఈరోజు ఒక మినిస్టర్ గా ఏ శాఖ ఇచ్చిన కూడా సమర్థవంతం ఎందుకు నిర్వహించగలుగుతున్నాడు అంటే చదువుకున్నాడు కాబట్టి. రేపటి భవిష్యత్తు కూడా చదువు మీదనే ఆధారపడి ఉంటుంది. చదువు లేకపోతే మన భవిష్యత్తు గాఢాంధకారం అవుతుంది. అందుకే ఈ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ,లా కాలేజ్ ఇవ్వగలిగాం
ఇంజనీరింగ్ కాలేజ్ మెడికల్ కాలేజ్ లా కాలేజ్, ట్రిబుల్ ఐటీ ఏమేమి కావాలో అన్నిటిని ఈరోజు మనం తెచ్చుకున్నాశీ. ఇవ్వగలిగిన స్థానంలో మనం ఉన్నాం.
ఈ రోజు మనం సంతకం పెడితే పాలమూరు జిల్లా వాడు సంతకం పెడితే ఏదైనా జరుగుతుంది. మీరు చదువుకొని చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలబడే విధంగా ముందుకు వెళ్లాలి. ఇక్కడున్న విద్యార్థిని విద్యార్థులందరికీ కూడా నా సూచన ఒక్కటే.
నిబద్ధత చాలా ముఖ్యం నిబద్ధత లేని చదువు గాని నిబద్ధత లేని జీవితం ప్రయాణం గాని మీకు ఉపయోగ ఉండదు. మీరు క్రమశిక్షణతో కూడుకున్న విద్యను నేర్చుకోండి. 25 సంవత్సరాల వయసొచ్చే వరకు కష్టపడండి. ఆ తర్వాత 75 సంవత్సరాలు మీరు సుఖమైన జీవితం ఉంటుంది. చదువు మీ జీవితంలో సమాజంలో మీకు గౌరవం తెచ్చిపెడుతుంది. నిన్నటి వరకు మనల్ని పట్టించుకోని వాళ్ళు కూడా ఇయ్యాల మీరు సివిల్స్ కు సెలెక్ట్ అయితే ప్రతి ఒక్కరు మీ ఇంటికి వచ్చి గౌరవిస్తారు. సివిల్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయ్యేవాళ్ళు కూడా మనం స్కాలర్షిప్ ఇస్తున్నాం.
మీరు హై టార్గెట్ పెట్టుకోండి. దాని ప్రకారం కష్టపడండి. తప్పకుండా ఈ ప్రభుత్వం అండగా నిలబడుతుంది. దేశంలో ఏ మూలకి వెళ్ళిన తెలంగాణ వాళ్లు పాలమూరు వాళ్లు ఐఏఎస్ ఐపీఎస్ లు ఇతర రాష్ట్రాలలో ఉండాలి. మన వాళ్లు ఎవరైనా ఐఏఎస్ఐలు ఉంటే కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు అత్యధికంగా వస్తాయి. తప్పకుండా మీ అందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. సంవత్సరం లోపు ట్రిబుల్ ఐటీ బిల్డింగ్ క్యాంపస్ క్రియేట్ చేసే చదువుకోడానికి ఒక మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. జీవితంలో ఏ స్థాయికి ఎదిగినా కన్న తల్లిదండ్రులను పుట్టి పెరిగిన ఊరును మరువకండి. కన్నతల్లిదండ్రులకు గౌరవం ఇవ్వని వాళ్ళు కన్న తల్లిదండ్రులను మంచిగా చూసుకొని వాళ్లు ఏ స్థాయిలో ఉన్నా నిష్ప్రయోజనమే. అని సీఎం తెలిపారు. అంతకు ముందు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ..
2008 లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయంలో బాసర శ్రీశీ ట్రిబుల్ ఐటీ కి శంకుస్థాపన జరిగిందని, మళ్ళీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి హాయంలో ఇక్కడ ట్రిబుల్ ఐటీ నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని అన్నారు. విద్యా, వైద్యం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ విజన్ తో ముందుకు సాగుతున్నాం అన్నారు. ఇక్కడ జైలు వస్తుండే. కానీ అది వద్దు మాకు ట్రిబుల్ ఐటీ కావాలని సీఎం ను కోరగానే మంజూరు చేశారని తెలిపారు. ఇంతటితో అయిపోలేదని విద్యార్థులకు 22 రకాల వస్తువులను ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలి అని ఆయన ఆకాంక్షించారు. గతంలో జడ్చర్ల లో 50 శాతం ఉత్తీర్ణత ఉండేదని, ఇప్పుడు 91 శాతం సాధించిందని ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్న వాళ్లే ఉన్నత స్థాయికి ఎదిగారని ఆయన చెప్పారు. జడ్చర్లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వచ్చిందని, నవోదయ స్కూలు కూడా ఎంపీ అరుణ జడ్చర్ల కే మంజూరు చేయించారని ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన 13 మంది విద్యార్థులలో 5 మంది విద్యార్థులు జడ్చర్లకు చెందిన వారే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా, సీఎం కార్యాలయం ముఖ్య కార్యదర్శి మాణిక రాజ్, పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్,ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, ట్రిబుల్ ఐటీ మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# భారీ శబ్దంతో పేలిన వాషింగ్ మెషిన్ హైదరాబాద్‌లో కలకలం



**హైదరాబాద్, జనవరి 17:** నగరంలో మరోసారి వాషింగ్ మెషిన్ పేలుడ ఘటన కలకలం రేపుతోంది. ఇటీవల.. అమీర్‌పేటలోని ఓ ఇంట్లో వాషింగ్ మెషిన్ పేలిన ఘటన మరువక ముందే కృష్ణానగర్‌లో అలాంటి ఘటనే చోటు చేసుకుంది. మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోఅబశ్రీశ్రీని ఓ ఇంట్లో రన్నింగ్‌లో ఉన్న వాషింగ్ మెషిన్ ఒక్కసారిగా పేలింది. బట్టలు ఉతకేందుకు.. మెషిన్ ఆన్ చేసి ఉంచగా.. అకస్మాత్తుగా పేలుడు సంభవించింది. రన్నింగ్‌లో ఉండగానే భారీ శబ్దంతో పేలిపోయింది. పేలుడు ధాటికి ఆ వాషింగ్ మిషన్ ముక్కలు ముక్కలైంది. అయితే.. ఘటనా సమయంలో వాషింగ్ మెషిన్ దగ్గర ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పేలుడు ప్రభావంతో ఇంట్లోని వస్తువులు దెబ్బతిన్నాయి. ఒక్కసారిగా వాషింగ్ మెషిన్ పేలడంతో ఇంట్లోని వారు తీవ్ర భయబ్రాంతులకు గురయ్యారు. కాగా.. ఇటీవల కాలంలో ఇలాంటి ఘటనలు హైదరాబాద్‌లో తరుచుగా చోటు చేసుకున్న విషయం తెలిసిందే. గత నవంబర్‌లోనూ అమీర్‌పేట్‌లోని ఒక ఇంటి బాల్కనీలో వాషింగ్ మెషిన్ రన్నింగ్‌లో ఉండగా భారీ శబ్దంతో పేలి తునాతునకలైంది. ఆ ఘటనలోనూ ఎవరూ మెషిన్ దగ్గర లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. అలాగే.. డిసెంబర్ 2025లో ఎస్ఆర్ నగర్ పరిధిలో వాషింగ్ మెషిన్ పేలిన ఘటనలో కంపెనీపై కేసు నమోదైంది. ఇలా తరచుగా వాషింగ్ మెషిన్‌లు పేలుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.

# హైదరాబాద్‌లో హాట్ ఎయిర్ బెలూన్ షోలో అపశృతి



**హైదరాబాద్, జనవరి17 :** హైదరాబాద్ నగర శివారులో నిర్వహిస్తున్న హాట్ ఎయిర్ బెలూన్ షోలో అపశృతి చోటుచేసుకుంది. సాంకేతిక సమస్య కారణంగా రెండు హాట్ ఎయిర్ బెలూన్‌లు ఇబ్రహీంబాద్ చెరువు -- మంచిర్యాల దేవాలయం సమీపంలో అత్యవసరంగా ల్యాండ్ కావాల్సి వచ్చింది. అయితే.. బెలూన్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బెలూన్‌లో ఉన్న ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ఘటనకు కారణమిదే.. ఈ ఘటన శుక్రవారం.. గోల్కొండ నుంచి గండిపేట్ వైపు ప్రయాణిస్తున్న సమయంలో చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. హాట్ ఎయిర్ బెలూన్‌లో అవసరమైన స్థాయిలో గాలి లేకపోవడంతో, నియంత్రణ కోల్పోయే పరిస్థితి తలెత్తింది. దీంతో పైలట్ వెంటనే పరిస్థితిని అంచనావేసి చెరువు పక్కన అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు బెలూన్ విషయాన్ని గమనించి అధికారులకు సమాచారమిచ్చారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే నిర్వాహకులు, సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తప్పిన ప్రాణాపాయం. హాట్ ఎయిర్ బెలూన్ సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించడంతో బెలూన్ సురక్షితంగా దిగింది. ప్రయాణికులను ఒక్కొక్కరుగా బయటకు తీసుకురావడంతో ఎలాంటి ప్రాణనష్టమూ జరగలేదు. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో హాట్ ఎయిర్ బెలూన్ షోలో జరిగిన ఈ అపశృతి క్షణకాలం ఉత్కంఠకు గురిచేసినా.. సిబ్బంది అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. ఇబ్రహీంబాద్ చెరువు సమీపంలో ల్యాండ్ అయిన రెండు బెలూన్లలో ఉన్నవారంతా సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలకు ఊరుకో బండి ఇంటికో మహిళా తరలిరావాలి




**రామగిరి:** ఈ నెల 25 నుండి 28 వరకు హైదరాబాద్ నగరంలో జరుగనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల ప్రారంభ రోజు 25వ తేదీన నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. శఅబశ్రీశ్రీనివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. యువతీ--యువకులు దేశ భవిష్యత్‌కు బాధ్యత వఅబశ్రీశ్రీహించాల్సి ఉన్నదని, వారికి సరైన మార్గదర్శనం కోసం మహిళా సంఘం వివిధ ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. విద్యపై దృష్టి పెట్టాలని, మత్తు పదార్థాలు-- మద్యపానం వంటి చెడు అలవాట్లను విడనాడాలని యువతకు ఆమె పిలుపునిచ్చారు. మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం, అశ్లీలత వంటి సామాజిక వ్యాధులే కారణమని, ప్రభుత్వాలు వీటిని నిరోధించడంలో గట్టి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టం అమలులో ఘోరంగా విఫలమైందని, వెంటనే చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆమె అన్నారు. తెలంగాణలో ఐద్వా జాతీయ మహాసభలు జరగడం ఇదే మొదటిసారి అని, దేశ వ్యాప్తంగా వెయ్యి మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, అధ్యక్షురాలు పోలిపోయిన వరలక్ష్మి, రాష్ట్ర సభ్యురాలు కొండ అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు జిట్టా సరోజ, తుమ్మల పద్మ పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ ఒంటెద్దు పోకడలను నిరసిస్తూ కాంగ్రెస్‌కు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ రాజీనామా



**మంచిర్యాల :** మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి పార్టీలో ఒంటెద్దు పోకడలు, ఏకపక్ష నిర్ణయాలు, నియంత పరిపాలన తీవ్రంగా కలిచి వేసిందని పేర్కొంటూ కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. త్వరలో తాను అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు రాజిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రాజీనామాకు గల కారణాలను లేఖ ద్వారా వివరించారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, చెన్నూర్ మేనిఫెస్టోకు ఆకర్షితుడినై గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ , స్థానిక శాసన సభ్యుడు గడ్డం వివేక్ విజయానికి విశేష కృషి చేశానని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీలో ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని ఆరోపించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు.

# లక్కీ డ్రాల పేరుతో సోషల్ మీడియాలో మోసాలు




**హైదరాబాద్, జనవరి17:** సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామంటూ ఆకర్షణీయ ప్రకటనలతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు సీపీ సజ్జనార్. ఫేక్ లక్కీ డ్రాలు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రాల పేరుతో భారీగా మోసాలు జరుగుతున్నాయని గుర్తించామని అన్నారు. 'కేవలం రూ.99తో కారు గెలుచుకోండి. లక్కీ డ్రాలో బైక్, ప్లాట్, ఖరీదైన బహుమతులు' అంటూ ప్రచారం చేస్తూ ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ స్కామ్‌లలో ముఖ్యంగా యువత, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. కొత్త మోసాలు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో కొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లు కొత్త వేషాల్లో లక్కీ డ్రా స్కామ్‌లకు తెరలేపారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల మాదిరిగానే వీటి ద్వారా కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, చివరికి ఎలాంటి బహుమతులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో సీపీ సజ్జనార్ కఠినంగా స్పందించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లయినా సరే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. చట్టపరమైన చర్యలు తప్పవు. లక్కీ డ్రాల పేరుతో మోసాలకు పాల్పడే వారిపై ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్(బ్యానింగ్) యాక్ట్ -- 1978 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే ఐటీ యాక్ట్, చీటింగ్ కేసులు, క్రిమినల్ చట్టం కింద సెక్షన్లు విధించే అవకాశం ఉందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజలకు సూచనలు. ప్రజలు లక్కీ డ్రాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ ప్రకటనలను నమ్మకండని.. ముందుగా డబ్బులు అడిగే లక్కీ డ్రాలు మోసమేనని, కార్లు, బైకులు, ప్లాట్లు ఇస్తామంటూ చేసే ఆఫర్లను నిర్ధారించుకోకుండా నమ్మొద్దని సూచించారు. అనుమానాస్పద ఖాతాలు, పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచార మివ్వాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. లక్కీ డ్రా స్కామ్‌లకు గురైన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సైబర్ క్రైమ్ విభాగంలో అధికారిక హెల్ప్‌లైన్స్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

# నల్లగొండను స్మార్ట్ సిటీ చేయడమే లక్ష్యం



**నల్లగొండ :** నల్లగొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్లగొండ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అన్నేశ్వర గుట్ట వద్ద అమృత్-2 పథకం కింద రూ.1.45 కోట్ల వ్యయంతో నిర్మించిన 1,100 కిలో లీటర్ల తాగునీటి ట్యాంకును ప్రారంభించారు. మూడు కోట్ల 14 లక్షల 60 వేల వ్యయంతో వల్లభరావు చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. లెప్రసీ కాలనీలో రూ.3 కోట్లతో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. లతీఫ్ సాబ్ గుట్ట సమీపంలో రూ.50 లక్షలతో టి ఏ టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో నిర్మించిన ఎస్ ఈ-2 యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. రూ.68.83 లక్షల వ్యయంతో సుందరీకరించనున్న మోతికుంట పనులకు శంకుస్థాపన చేశారు. నూతనంగా ప్రారంభించిన ఎస్ఈ కార్యాలయం వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ.. సమస్యలు లేని పట్టణంగా నల్లగొండను తీర్చిదిద్దుతానన్నారు. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో నల్లగొండ మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తూ బిల్లు పాస్ చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మేలో జరగనున్న మేయర్ ఎన్నికల్లో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కు తొలి మేయర్ రానున్నారని ఆయన వెల్లడించారు. నల్లగొండ పట్టణంలో రూ.272 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నీటి సరఫరా పథకాలను చేపట్టడం జరిగిందని, రూ.53 కోట్లతో టి యుఎఫ్ ఐడిసి ద్వారా రోడ్లు, మురికి కాలువల నిర్మాణం పనులు జరుగు తున్నాయని, మరో రూ.109 కోట్లతో సి సి రోడ్లు, రూ.9 కోట్లతో పట్టణం నలువైపులా సబ్ స్టేషన్లను చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా శనివారం రెండు సబ్ స్టేషన్లు ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే రూ.900 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు చేపట్టనున్నామని, మార్చిలోపు లతీఫ్ సాబ్ గుట్ట పనులను పూర్తి చేస్తామని, బ్రహ్మంగారి గుట్ట వద్ద అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ఎవరు ఊహించని రీతిలో నిధులను తీసుకువచ్చి నల్లఅబశ్రీశ్రీగొండఅబశ్రీశ్రీను అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్‌లో నల్లగొండను స్మార్ట్ సిటీగా చేయాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.27 కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులు సైతం పూర్తి చేయడం జరిగిందన్నారు. రూ.60 వేల కోట్లతో రాష్ట్ర రహదారుల అభివృద్ధిరాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా రూ.60 వేల కోట్లతో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, రూ.20 వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల ప్రణాళిక నడుస్తున్నదని, మన్ననూరు- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ వంటి వాటిని చేపట్టడం జరిగిందని మంత్రి వెల్లడించారు. లెప్రసి కాలనీ వద్ద ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి కాంపౌండ్ వాల్ మంజూరు చేశారు. మోతికుంట అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి భవనానికి కలర్లు, ఫ్యాన్, బొమ్మలు మంజూరు చేశారు. ఈ కార్యమాల్లో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, స్థానిక సంస్థల అదనపు ఇన్‌చార్జి కలెక్టర్, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, ట్రాన్స్ కో చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ప్రజారోగ్య పర్యవేక్షక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ట్రాన్స్ కో ఎస్ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేశ్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిందే



**హైదరాబాద్, జనవరి 17:** రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు( పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు. బీఆర్ఎస్ ముక్కలవడం ఖాయం. బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవుతుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లడం, సభలు నిర్వహించడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కమిషన్‌గా మారిపోయిందని, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తుందని ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పెద్దఎత్తున నిధులు అందిస్తోందని.. వాటితోనే అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాజెక్టులకు, విద్యాలయాలకు భూమి కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. అబద్ధాలు ప్రచారం. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏమీ చేయలేదని రాంచందర్ రావు విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేంద్ర నిధులతోనే చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర పథకాలపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని.. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేంద్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పనిచేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు.

# ఆదివాసీలపై పోలంపల్లి సర్పంచ్ అరాచకం



**కారేపల్లి, జనవరి 17 :** ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి) మండలం పోలంపల్లి గ్రామ పంచాయతీలో ఇటీవల కాంగ్రెస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్ దారావత్ హేమలత, ఆమె భర్త, మిషన్ భగీరథ ఏఈ ధరావత్ బాలాజీతోపాటు మరికొంత మంది కలిసి ఆదివాసి గిరిజనులపై అరాచకాలకు పాల్పడుతున్నారని పోలంపల్లి నాగయ్య గుంపునకు చెందిన ఆదివాసి గిరిజనులు శనివారం కారేపల్లి పోలీసులను ఆశ్రయించారు. అనంతరం స్థానిక కొమరం భీమ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసి పోరాట హక్కుల సమితి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ రాంప్రసాద్, తుడుం దెబ్బ జిల్లా నాయకుడు పూనెం శివరాములు మాట్లాడారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలంపల్లి గ్రామ పంచాయతీలో ఆదివాసి గిరిజన బిడ్డ పూనెం హిమబిందు స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోవడం జరిగిందన్నారు. అయితే ఆదివాసి కోయ కుటుంబానికి చెందిన హిమబిందు ఎన్నికల్లో పోటీ చేయడాన్ని జీర్ణించుకోలేక గెలుపొందిన బంజారా కులానికి చెందిన సర్పంచ్ హేమలత, అతని భర్త బాలాజీతో పాటు ఇంకొంత మంది కలిసి కోయ కులస్తుల మధ్య గొడవలు సృష్టిస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇంకోసారి కోయ కులస్తులు ఎన్నికల్లో పోటీ చేస్తే చంపుతామని పరోక్షంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే అండదండలతో అమాయక ఆదివాసీ గిరిజనులను అక్రమ కేసుల్లో ఇరికిస్తు న్నారన్నారు. వారి అరాచకాలకు పోలీసులు సైతం సహకరిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు కనీసం విచారణ చేపట్టకుండానే కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఆదివాసీ గిరిజనులపై కాంగ్రెస్ సర్పంచ్, ఆమె భర్త, అనుచరులు చేస్తున్న అరాచకాలను అరికట్టి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం కానునట్టు వెల్లడించారు. ఈ విషయమై ఆదివాసి జిల్లా రాష్ట్ర సంఘం నాయ కులతో కూడా చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెండెకట్ల యాకయ్య దొర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ జేఏసీ చైర్మన్ తాటి రామారావు, మండలం తుడుం దెబ్బ అధ్యక్షుడు వట్టం నాగేశ్వరరావు, ఆదివాసి జేఏసీ జిల్లా జనరల్ సెక్రటరీ ఈసాల రాంబాబు, జిల్లా నాయకులు ఎట్టి సత్యనారాయణ, జబ్బ శివరాం, కోరస సంజీవ్ పాల్గొన్నారు.

# అస్తిత్వం కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులు అన్యాయం



**సికింద్రాబాద్ :** మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం శనివారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి శాంతి ర్యాలీకి మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఉదయం నుండే పెద్ద సంఖ్యలో మోహరించి అక్రమ అరెస్టులు చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ యువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్ నల్ల దుస్తులు ధరించి నల్ల బెలూన్లతో సికింద్రాబాద్ బచావ్ నినాదాలతో నిరసన తెలుపుతూ ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్దకు వెళుతుండగా పోలీసులు అరెస్ట్ చేసి గోషామహల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తామన్నా అక్రమంగా అరెస్టులు చేసి 144 సెక్షన్, కర్ఫ్యూ అమలులో ఉందా అన్నట్లు వేలాదిమంది పోలీసులు వచ్చి ర్యాలీని అడ్డుకోవడాన్నితీవ్రంగా ఖండించారు. జంట నగరాలు అంటేనే హైదరాబాద్, సికింద్రాబాద్‌లు అని గుర్తింపు ఉందని, అలాంటి సికింద్రాబాద్ చరిత్ర, అస్తిత్వం లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. తమ అస్తిత్వం కోసం పోరాడుతుంటే అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయం అన్నారు. ఈ నెల 5వ తేదీన ర్యాలీకి అనుమతి కోరితే ఉద్దేశ పూర్వకంగా శుక్రవారం రాత్రి అనుమతిని రిజెక్ట్ చేశారని చెప్పారు. ర్యాలీకి అనుమతి లేకుంటే ర్యాలీకి ముందురోజు పోలీసు అధికారులు తాము చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు కదా అని ప్రశ్నించారు. అరెస్టులతో తమ ఉద్యమం ఆగదని చెప్పారు. ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారని, రెట్టింపు ఉత్సాహంతో ఫిబ్రవరి మొదటి వారంలో పెద్ద ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.

# వైసీపీకి అమరావతి పాపమే శాపమైంది: మంత్రి పార్థసారధి



**అమరావతి, జనవరి 17:** రాజధాని అమరావతి అభివృద్ధిపై మంత్రి కొలుసు కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. సీఎం చంద్రబాబు పిలుపునకు 29వేల మంది రైతులు ముందుకు వచ్చి 33వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది ప్రపంచంలోనే అరుదైన సంఘటన అని మంత్రి అన్నారు. 2014లో అసెంబ్లీలో అమరావతికి మద్దతిచ్చిన జగన్ రెడ్డి.. 2019 ఎన్నికల ముందు అక్కడే ఇల్లు కట్టుకున్నానని ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక దానిని నాశనం చేయడం ఘోరమైన నమ్మకద్రోహమని ఆరోపించారు. మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ఐదేళ్లు కాలయాపన చేసి, ఒక్క రాజధానినైనా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారని.. ఇది తుగ్లక్ పాలనకు సమానమని మంత్రి విమర్శించారు.ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే.అమరావతిని ఎడారిగా, శ్మశానంతో పోల్చి, కమ్మరావతి - బ్రహ్మరావతి వంటి నీచమైన మాటలతో ప్రాంతీయ, కుల విద్వేషాలు రెచ్చగొట్టడంతో వైసీపీ రాజకీయాల స్థాయిని బయటపెట్టిందని పేర్కొన్నారు. న్యాయం కోసం శాంతియుతంగా ఉద్యమించిన రైతులు, మహిళలపై పోలీసులతో దౌర్జన్యం చేయించి ఉద్యమాన్ని అణచివేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించిందని మంత్రి ఆరోపణలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజల కోపానికి గురైన వైసీపీకి అమరావతి పాపమే శాపమైందని.. కేవలం 11 సీట్లకే పరిమితమైందన్నారు. నదీ ఒడ్డున రాజధాని ఎందుకు అని ప్రశ్నించే జగన్‌కు.. లండన్, వాషింగ్టన్, కైరో వంటి ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందిన విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమని ప్రమాణాలతో.ఒకప్పుడు.. సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన చంద్రబాబు.. ఇప్పుడు అమరావతిని క్వాంటం వ్యాలీగా మార్చి రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, నాబార్డ్ నుంచి వేల కోట్ల నిధులు సమీకరించి అమరావతిలో పనులను వేగంగా ప్రారంభించిందని మంత్రి తెలిపారు. అమరావతిలో భూముల విలువ పెరగడం ద్వారా వచ్చే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న స్పష్టమైన ఆర్థిక దృష్టితో ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. 30 శాతం గ్రీన్ కవర్, 10 శాతం వాటర్ బాడీస్‌తో.. పర్యావరణానికి హానిలేకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు.జగన్.. అసెంబ్లీకి రా.విధానంలో పెట్టుబడులు పెడితే అరెస్ట్ చేస్తామని బెదిరించడం ద్వారా జగన్ పెట్టుబడిదారులను భయపెట్టి, గతంలో సోలార్ ఒప్పందాల రద్దుతో రాష్ట్రానికి వేల కోట్ల నష్టం తెచ్చారని పార్థసారథి ఆరోపించారు. జగన్‌కు నిజంగా ప్రజలపై ప్రేమే ఉంటే.. రాజధానిపై ఉన్న సందేహాలను అసెంబ్లీకి వచ్చి చర్చించాలి తప్ప, బయట ఉండి విష ప్రచారం చేయడం సరైన రాజకీయ ధోరణి కాదన్నారు. 2027-28 నాటికి అంతర్జాతీయ స్థాయి అమరావతిని, అలాగే పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

# వైసీపీ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి బిగ్ షాక్



**అమరావతి:** వైసీపీ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) నోటీసులు జారీ చేసింది. ఏపీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈ నెల 22వ తేదీన ఈడీ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ఇప్పటికే ఈ కేసులో విస్తృత స్థాయిలో విచారణ చేపట్టిన ఈడీ అధికారులు.. ఇప్పుడు కీలక నేతలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.ఏపీ లిక్కర్ స్కామ్‌లో భారీగా అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. లిక్కర్ పాలసీ అమలు సమయంలో పెద్దఎత్తున హవాలా లావాదేవీలు, మనీ లాండరింగ్ జరిగాయని ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంలో పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, ప్రైవేట్ వ్యక్తుల పాత్ర ఉందని ఈడీ అధికారులు భావిస్తున్నారు.ఈ క్రమంలోనే విజయసాయిరెడ్డికి నోటీసులు జారీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. లిక్కర్ స్కామ్‌లో ఆయన పాత్రపై వివరణ ఇవ్వాలని ఈడీ కోరినట్లు సమాచారం. ఇప్పటికే పలువురిని విచారించిన అధికారులు.. కీలక ఆధారాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది.

# పొలిటికల్ పండగెప్పుడు



**ఏలూరు:** పార్టీకి దీర్ఘకాలంగా వెన్నంటే నడిచాం. అప్ప టి వైసీపీ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టి వేధించినా వెనకడుగు వేయలేదు. భవిష్యత్‌పై ఆశతో ముందుకే నడిచాం. అధికారంలోకి వచ్చిన వెంటనే పదవులు కల్పిస్తారని భావించాం. కానీ, ఏడాదిన్నర గడిచినా పట్టించుకోవడం లేదు. కూటమి ధర్మం అంటూ మమ్మల్ని పక్కన పెట్టేస్తున్నారు. నామినేటెడ్ పదవుల్లో ఎప్పుడు నియమిస్తారు. మా రాజకీయ జీవితాల్లో సంక్రాంతులు ఇంకెప్పుడు వస్తాయి' అంటూ ఏలూరు జిల్లాకు చెందిన ద్వితీయశ్రేణి నాయకులు, ముఖ్య కేడర్ తెలుగుదేశం పార్టీ అధిష్ఠానాన్ని ప్రశ్నిస్తోంది.జిల్లావ్యాప్తంగా నామినేటెడ్ పదవులను ఆశించినా ఇప్పటికి అధిష్ఠానం ఎందుకు కినుక వహిస్తుందో తెలియడం లేదంటూ టీడీపీ సీనియర్ నేతలతోపాటు జనసేనలోను పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దెందులూరు, ఉంగుటూరు, ఏలూరు నియోజకవర్గాల్లో నామినేటెడ్ పదవులు అందుకున్న వారితో కొంత మెరుగ్గా ఉన్నాయి. మండల స్థాయిలో నామినేటెడ్ పదవుల్లో కొంతమేర సమతూకం పాటించినా ఆలయ కమిటీల్లో టీడీపీకే పైచేయిగా ఇచ్చారన్న విమర్శలున్నాయి. ముద్దరబోయిన ఆశలు ఫలించేవా.నూజివీడులో మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు చాలాకాలంగా నామినేటెడ్ పోస్టు ఆశిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌లను కలిశారు. అంతకుముందు దుర్గ గుడి ఛైర్మన్ పదవి వస్తుందని అనుకున్నారు. తీరా అది బాలయ్య కోటాలో రాధాకృష్ణను వరించింది. రాబోయే కాలంలో భర్తీ చేసే నామినేటెడ్ కోటాలోనైనా పదవి దక్కుతుందని భావిస్తున్నారు.

# డా. భీమన్న ఖండ్రే ఆత్మకు శాంతి చేకూరాలి: డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి, జనవరి 17:** కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ భీమన్న ఖండ్రమృతి పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.పవన్ ట్వీట్ ఇదే.'కర్ణాటక రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, మిత్రులు ఈశ్వర్ ఖండ్రే తండ్రి(మాజీ మంత్రి), ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డా.భీమన్న ఖండ్రే మృతికి చింతిస్తున్నాను. వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా ఆయన తుదిశ్వాస విడిచారని తెలిసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. స్వాతంత్ర్య సమరంలో, హైదరాబాద్ కర్ణాటక విముక్తి, కర్ణాటక సమైక్యత ఉద్యమాల్లో డా.భీమన్న ఖండ్రే కీలక పాత్ర పోషించారు. ఈశ్వర్ ఖండ్రేకు, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ ట్వీట్ చేశారు.కాగా.. కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భీమన్న ఖండ్రే(102) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా గత అర్ధరాత్రి బీదర్ జిల్లా భాల్కి పట్టణంలోని తన నివాసంలో ఖండ్రే తుది శ్వాస విడిచారు. గత కొద్దిరోజులుగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడటంతో పాటు రక్తపోటు సమస్యలతో ఆయన కొన్ని రోజులుగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా.. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రవాణా మంత్రిగా ఖండ్రే పనిచేశారు.

# సంక్రాంతి ప్రయాణికులకు అలర్ట్ 500 స్పెషల్ సర్వీసులు



**విజయవాడ:** సంక్రాంతి పండక్కి సొంతూర్లకు వచ్చి తిరుగు ప్రయాణం అయ్యే వారికోసం ఆర్టీసీ 500 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించింది. శని, ఆది, సోమ, మంగళవారాల్లో ఈ బస్సులు నడుస్తాయి. ఆదివారం భారీగా బస్సులు నడపాల్సి వస్తుందని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. పండుగ ముందు హైదరాబాద్‌కు పెద్దగా బస్సులు నడపని ఆర్టీసీ అధికారులు తిరుగు ప్రయాణాల సందర్భంగా మాత్రం హైదరాబాద్ రూట్‌పై దృష్టి పెట్టారు. పండుగకు ముందు కేవలం 35 స్పెషల్స్ హైదరాబాద్‌కు నడవగా, పండుగ తర్వాత రోజుకు 85కు తగ్గకుండా నడపాలని నిర్ణయించారు.అదనపు బస్సులు..హైదరాబాద్ 85 బస్సులు, చెన్నై 10, బెంగళూరు 5 బస్సుల చొప్పున మంగళవారం వరకు నడపాలని భావిస్తున్నారు. అవసరమైతే అదనపు బస్సులు కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. రాజమండ్రి, నరసాపురం, భీమవరం, రాజోలు, అమలాపురం, కాకినాడ, నిడదవోలు తదితర ప్రాంతాల నుంచి పీఎన్బీఎస్‌కు రోజుకు 70 స్పెషల్ బస్సులు నడపాలని నిర్ణయించారు. విజయవాడ నుంచి రాయలసీమ జిల్లాలకు కూడా డిమాండ్‌ను బట్టి స్పెషల్స్ వేస్తారు.విద్యార్థుల కోసం.రాయలసీమ నుంచి వేలాదిమంది విద్యార్థులు విజయవాడ పరిసర ప్రాంతాల్లో చదువుకుంటారు. సెలవులు ఇస్తే ఈ రూట్లో రద్దీ ఉంటుంది. అయితే, ఈ నెల 28న జేఈఈ మెయిన్స్ పరీక్షల నేపథ్యంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అవుటింగ్ ఇవ్వలేదు. దీంతో పెద్దగా రాకపోకలు లేవు. అయినప్పటికీ ఈ మార్గంలో డిమాండ్‌ను బట్టి స్పెషల్స్ నడపడానికి సిద్ధం చేస్తున్నారు.

# మాటు వేసి కత్తులతో దాడి తునిలో రెచ్చిపోయిన వైసీపీ నేతలు



**కాకినాడ జిల్లా, జనవరి 17:** జిల్లాలోని తుని ప్రాంతంలో వైసీపీ నేతలు(బరితెగించారు. కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో కనుమ పండుగ రోజు ఘోరం జరిగింది. పుట్టినరోజు వేడుకలకు వెళ్లి తిరిగి వస్తున్న టీడీపీ నేతలపై కొందరు వైసీపీ కార్యకర్తలు విచక్షణా రహితంగా దాడి చేశారు. మాటువేసి మరీ కత్తులు, ఇనుప రాడ్లతో ముగ్గురు వ్యక్తులపై దాడి చేశారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయివైసీపీ నేతల దాడిలో లాలం బంగారయ్య(30) అనే టీడీపీ నేత తీవ్రమైన కత్తిపోట్లతో నేలకొరిగాడు. వెంటనే ఆయన్ను తుని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కొద్ది నిమిషాల్లోనే మృతిచెందాడు. గాయపడిన ఇద్దరు టీడీపీ నేతలు ప్రస్తుతం.. కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో శ్రీరామ్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.ఇదీ జరిగింది.శుక్రవారం రాత్రి ఓ టీడీపీ నేత పుట్టినరోజు వేడుకల నుంచి తిరిగి వస్తుండగా.. సుమారు 20 మంది మంది కలిసి కత్తులు, ఇనుప రాడ్లతో వారిపై దాడి చేశారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఘటన తర్వాత గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు పరారైనట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. టీడీపీ నేతలపై దాడితో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టీడీపీ నేతలపై దాడి ఘటన జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది.నచ్చజెప్పేందుకు వెళ్లిన పాపానికి.మరోవైపు.. తొండంగి మండలం ఏ.కొత్తపల్లి తూర్పు వీధిలో వైసీపీ శ్రేణులు రెచ్చిపోయారు. గుండాట డబ్బుల పంపకాల్లో వైసీపీలో రెండు వర్గాల మధ్య వివాదం చెలరేగింది. ఘర్షణ తీవ్రస్థాయి చేరడంతో వారికి నచ్చజెప్పేందుకు వెళ్లిన టీడీపీ నేతలపైనే తిరిగి దాడి చేశారు వైసీపీ కార్యకర్తలు. వీరిని ఒక వర్గంగా భావించి బీరు బాటిళ్లు, కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో టీడీపీకి చెందిన కొంజర్ల గోవిందు, నామాల గోపికి గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఏపీఎస్ఆర్టీసీకి ప్రతిష్ఠాత్మక అవార్డుపై మంత్రి మండిపల్లి రియాక్షన్



**అమరావతి, జనవరి 17:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)కు మరో జాతీయ అవార్డు దక్కింది. రాష్ట్రవ్యాప్తంగా బస్టాప్‌లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ () విజయవంతంగా అమలు చేసినందుకు గానూ ఏపీఎస్ఆర్టీకి ప్రతిష్ఠాత్మకమైన గవర్నెన్స్ నౌ -- 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అవార్డ్ వరించింది. ఈ అవార్డు ద్వారా ప్రయాణికుల సౌకర్యార్థం డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించిన ఏపీఎస్ఆర్టీసీ కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.ఈ అవార్డుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందిస్తూ.. ఏపీఎస్ఆర్టీసీకి ప్రతిష్ఠాత్మక గవర్నెన్స్ నౌ - 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అవార్డు రావడం గర్వకారణమని అన్నారు. ఈ విజయం ఆర్టీసీ అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది అందరూ ప్రజలకు అంకితభావంతో అందిస్తున్న సేవలకు నిదర్శనమని అభివర్ణించారు. ప్రధాన బస్టాప్‌లలో అమలు చేసిన ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ద్వారా ప్రయాణికులకు రియల్- టైమ్, స్పష్టమైన సమాచారం అందుతోందని తెలిపారు. ముందస్తు సమాచారం అందించడం వల్ల సేవల నాణ్యత గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు.ఈ అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో పాటు సిబ్బందిని మంత్రి అభినందించారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకు ని ఆర్టీసీ ముందడుగులు వేస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులకు మరింత ఆధునిక, సౌకర్యవంతమైన సేవలు అందిస్తామన్నారు. ప్రజా రవాణా రంగంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పండుగల సమయంలో సాధారణ కొనసాగిస్తూ ఏపీఎస్ఆర్టీసీని దేశానికి ఆదర్శంగా నిలబెడతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# తిరుమలలో శిలాతోరణం వరకు భక్తుల రద్దీ 20 గంటల్లో సర్వదర్శనం



**తిరుమల :** కష్ట నివారణ గోవిందా.. ఆపద్బాంధవ గోవిందా అంటూ భక్తులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 నుంచి 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు.శుక్రవారం 78,733 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 31,146 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.41 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

# సంక్రాంతి వేడుకల పేరిట జూదం, కోడిపందేల హవా



**ఉయ్యూరు, జనవరి 17 :** ఉయ్యూరు మండల పరిధిలో మూడు రోజుల పాటు కోడిపందేలు పేకాట, కాయ్ రాజా కాయ్‌లు పెద్దఎత్తున జరిగాయి. పెదఓగిరాల సెంటర్ సమీపాన, ఆకునూరు, కాటూరులో భారీగా బరులు ఏర్పాటు చేసి పెద్దఎత్తున కోడి పందేలు వేశారు. పెదఓగిరాల బరిలో పెద్ద టెంట్లు వేసి తెలంగాణా నుంచి వచ్చిన వారు జూదం ఆడేందుకు హైటెక్ ఏర్పాట్లు చేశారు. పొట్టేళ్ల పందేలు, ఎడ్ల పూటీ లాగుడు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కోడి పందేలు తిలకించేందుకు మహిళలు, యువతులు తరలివచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీల్లో కూర్చుని సెల్‌ఫోన్లలో వీడియోలు తీసి సందడి చేశారు. లక్షల్లో కోడిపందేలు నిర్వహించి ఎక్కువ పందేలు గెలిచిన వారికి కారు, బుల్లెట్ మోటార్ సైకిళ్లు బహుమతులు ఇచ్చారు.చేతులు మారిన నోట్లకట్టలుహనుమాన్ జంక్షన్ రూరల్: సంక్రాంతి సంబరాల్లో భాగంగా బాపులపాడు మండల వ్యాప్తంగా తొడగొట్టిన కోడిపందేలు (కత్తులతో జరిగే పందాలు) అత్యంత ఆహ్లాదకరంగా జరిగాయి. బరిలో దిగిన కోడిపుంజులు పౌరుషంతో ప్రత్యర్థి కోడి పడిపోయినా పోరాటం ఆపలేదు. ఎత్తుడు, దింపుడు పందాల జోరులో రూ.500 నోట్లకట్టలు మారాయి. పందెపురాయుళ్లతో పాటు వీక్షకులు కూడా తగ్గేదేలా అంటూ భారీగా పందాలు కట్టారు. తిప్పనగుంట, వేలేరు, సింగన్నగూడెం, బిళ్లనపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన పందెల్లో లక్షల్లో బెట్టింగులు జరిగాయి. వీఐపీలు, సామాన్యుడు అనే తేడా లేకుండా పందెల్లో భారీగా పాల్గొన్నారు.సర్వీసు రోడ్డుపై ట్రాఫిక్ ఉయ్యూరు: విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిలో పెదఓగిరాల సెంటర్ సమీపాన కోడి పందేలకు వచ్చిన వారి వాహనాలు నిలపడంతో సర్వీసు రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పెద ఓగిరాల వద్ద సర్వీసు రోడ్డును అనుకుని పొలంలో భారీగా కోడిపందేల బరి ఏర్పాటు చేశారు. పందేలకు వచ్చే వారి వాహనాలు బరివద్ద ఖాళీస్థలంలో నిలిపేందుకు కార్లు, సైకిళ్లకు వందల రూపాయలు పార్కింగ్ ఫీజు వసూలు చేశారు.

# గణతంత్ర దినోత్సవం వేళ హై అలర్ట్ ఉగ్ర ముప్పుపై నిఘావర్గాల హెచ్చరిక



**ఢిల్లీ:** 2026 గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా భద్రతా సంస్థలు రాష్ట్రాలకు హై అలర్ట్ ప్రకటించాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీని లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరిగే అవకాశముందని నిఘా వర్గాలుహెచ్చరించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేసే ఉగ్ర గ్రూపులు ఢిల్లీ, హరియాణా, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ముంబై, హైదరాబాద్ సహా పలు ప్రధాన నగరాల్లో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ బ్యూరో హెచ్చరించింది.ఆయా నగరాల్లోని రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉగ్రమూకలు గగనతలం నుంచి డ్రోన్ల ద్వారా దాడులు జరిపే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని ముఖ్య ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ నిఘా పెంచారు అధికారులు. ఇప్పటికే సుమారు 50,000 మందికి పైగా పోలీసులు, 65 కంపెనీల పారామిలిటరీ దళాలు ఢిల్లీలో మోహరించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల భద్రతా బలగాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో పేర్కొంది.

# రూ.10 కోట్లు ఇవ్వకుంటే చంపేస్తాం సింగర్‌కు లారెన్స్ బిష్ణోయ్ ముఠా వార్నింగ్



**నూఢిల్లీ:** ప్రముఖ బాలీవుడ్ గాయకుడు, పంజాబీ సింగర్ బి ప్రాక్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. వారం రోజుల్లోగా రూ.10 కోట్లు ఇవ్వకపోతే దారుణమైన పర్యవసానాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆ ముఠా హెచ్చరించింది. ప్రాక్ సహోద్యోగి, గాయని దిల్నూర్ ఫోన్ కాల్స్, ఒక వాయిస్ మెసేజ్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చాయి.టైమ్‌లైన్ ఇదే.జనవరి 5వ తేదీన దిల్నూర్ మొబైల్‌కు అంతర్జాతీయ నంబర్ నుంచి రెండు సార్లు కాల్స్ వచ్చాయి. అయితే.. ఆమె స్పందించలేదు. మరుసటి రోజు మళ్లీ కాల్ రావడంతో ఆమె క్లుప్తంగా సమాధానమిచ్చి, అనుమానం రావడంతో కాల్‌ను కట్ చేశారు. కొద్దిసేపటి తర్వాత జైలులో ఉన్న లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అర్జు బిష్ణోయ్ పేరుతో ఆమెకు ఒక వాయిస్ మెసేజ్ వచ్చింది.ఆడియోలో ఏముందంటే.'హలో, అర్జు బిష్ణోయ్ మాట్లాడుతున్నాను. మాకు రూ.10 కోట్లు కావాలని బి ప్రాక్‌కు చెప్పు. మీకు వారం రోజులు గడువు ఇస్తున్నాం. మీరు ఏ దేశానికి పారిపోయినా అతనితో పాటు ఉండే ఎవర్నీ విడిచిపెట్టం. ఇది ఫేక్ మెసేజ్ అనుకోవద్దు. డబ్బు ఇవ్వకుంటే అతన్ని మట్టిలో కలిపేస్తాం' అని ఆ ఆడియోలో హెచ్చరించారు. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన దిల్నూర్ జనవరి 6న మొహాలి ఎస్ఎస్‌పీకి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. క్రిమినల్ గ్యాంగ్‌తో సంబంధమున్న ఎక్స్‌టార్షన్ కేసుగా పరిగణించిన పోలీసులు.. దీనిపై వెంటనే దర్యాప్తు చేపట్టారు.

# ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు ఇండియాకు చేరిన రెండు విమానాలు



**ఇరాన్:** ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నిరసనల కారణంగా ఇప్పటివరకు సుమారు రెండు వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత త్వరగా ఇండియాకు వచ్చేయాలని సూచించింది. శుక్రవారం రాత్రి రెండు కమర్షియల్ విమానాలు భారతీయులతో ఢిల్లీ చేరుకున్నాయి. అయితే.. అవి రెండూ రెగ్యులర్ విమానాలే. భారతీయులను ఇరాన్ నుంచి ఇండియాకు తరలించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విమానాలు కాదు. ఇక.. భారత ప్రభుత్వం అక్కడి పరిస్థితులను బట్టి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది.ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసరమైతే తప్ప ఇరాన్‌కు ప్రయాణించవద్దని భారతీయులను హెచ్చరించింది. ఇరాన్ ఎయిర్ స్పేస్ తాత్కాలికంగా మూసివేయడంతో జనవరి 15 నుంచి రెండు దేశాల మధ్య పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇప్పుడిప్పుడే ఎయిర్ స్పేస్ పరిస్థితులు సాధారణ స్థితిలోకి వస్తున్నాయి. దీంతో భారతీయులు అక్కడి నుంచి ఇండియాకు వచ్చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం తమకు ఎంతో సాయం చేసిందని అంటున్నారు. శుక్రవారం రాత్రి ఇండియాకు చేరుకున్న ఓ ఎంబీబీఎస్ విద్యార్థిని మీడియాతో మాట్లాడుతూ.. 'నేను నిరసనల గురించి విన్నాను. కానీ, నేరుగా చూడలేదు. అక్కడ ఇంటర్‌నెట్ కూడా లేదు' అని చెప్పుకొచ్చారు.

మరో వ్యక్తి స్పందిస్తూ.. 'మేము బయటకు వెళ్లినపుడు నిరసనకారులు కారుకు అడ్డంగా వచ్చారు. కొంచెం ఇబ్బంది పెట్టారు. అక్కడ ఇంటర్అబ్రీశ్రీనెట్ కూడా లేదు. ఆ కారణంతో ఇండియాలోని మా కుటుంబాలకు విషయం చెప్పలేకపోయాం. ఆఖరికి ఇండియన్ ఎంబసీని కూడా సంప్రదించలేకపోయాం' అని వాపోయారు. ఓ ఇంజనీర్ మాట్లాడుతూ.. 'ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నాయి. నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయి' అని అన్నారు.

# మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో ఏఐఎంఐఎం సత్తా

**ముంబై:** హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటింది. కీలక మున్సిపల్ కార్పొరేషన్లలో 125 స్థానాల్లో విజయం సాధించింది. మహారాష్ట్ర రాజకీయాలలో ఒక బలమైన శక్తిగా తన ఉనికిని చాటుకున్నది. ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఈ విజయానికి తీవ్రంగా కృషి చేశారు. సోదరుడు అక్బరుద్దీన్ ఒవైసీతో కలిసి క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమీకరించారు.కాగా, జనవరి 3 నుంచి 13 వరకు ఇద్దరు సోదరులు కలిసి ఔరంగాబాద్, మాలేగావ్, నాందేడ్, నాగ్‌పూర్, ముంబై అంతటా 12కు పైగా బహిరంగ సభల్లో ప్రసంగించారు. వీలైనన్ని ఎక్కువ సభల్లో పాల్గొనేందుకు హెలికాప్టర్లలో ప్రయాణించారు. ఎన్నికల ప్రచారంలో స్థానిక సమస్యలను అసదుద్దీన్ ఒవైసీ బలంగా లేవనెత్తారు. మౌలిక సదుపాయాలు, తాగు నీరు, పారిశుధ్యం, పౌర సేవా లోపాలను ఎత్తిచూపారు. ఈ సమస్యల పరిష్కారంపై ఓటర్లకు హామీ ఇచ్చారు.మరోవైపు చిన్న కమ్యూనిటీ ర్యాలీలతో పాటు పాద యాత్ర ద్వారా స్థానికులకు అసదుద్దీన్ ఒవైసీ చేరువయ్యారు. తన ప్రసంగాల్లో రాజకీయాల్లో మహిళల పాత్ర గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఇస్లాంలో మహిళల శక్తిని చాటేందుకు మతపరమైన కొటేషన్లను ప్రస్తావించారు. బీహార్‌లో మహిళా ఓటర్లు పార్టీని ఎలా గెలిపించారో అన్నది ఉదాహరించారు. కాంగ్రెస్, శివసేన, ఇతర పార్టీల దొంగ హామీలను నిలదీశారు. అలాగే మహారాష్ట్రలోని పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలను పరిష్కరించి వారిని సమన్వయం చేశారు.

# ఈ పోరాటం ముగియలేదు బీఎంసీ చేజారడంపై ఉద్ధవ్ పార్టీ తొలిస్పందన



**ముంబై:** బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 25 ఏళ్ల తర్వాత శివసేన ఆధిపత్యానికి బీజేపీ-షిండే శివసేన కూటమి గండికొట్టడంతో ఉద్ధవ్ ఠాక్రే సారథ్యంలోని శివసేన తొలిసారి స్పందించింది. మహారాష్ట్రలో రాజకీయ యుద్ధం ఇంతటితో ముగిసినట్టు కాదని.. మరాఠా ప్రజలకు సముచిత గౌరవం దక్కేంత వరకూ ఈ పోరాటం కొనసాగుతుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొంది.'యుద్ధం ఇప్పటితో ముగియలేదు. మరాఠా వ్యక్తులకు తగినంత గౌరవం దక్కేంత వరకూ ఈ పోరాటం ఇలాగే కొనసాగుతుంది' అని శివసేన యూబీటీ ట్వీట్ చేసింది.సీట్లు.. ఓట్లుబీఎంసీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, ఏక్‌నాథ్ షిండే శివసేన కూటమి ఏకైక పెద్ద కూటమిగా నిలిచింది. శివసేన(యూబీటీ), మహారాష్ట్ర నవనిర్మాణ సేన(ఎంఎన్ఎస్) కూటమి సైతం గణనీయంగా సీట్లు, ఓట్లు సాధించింది. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన అధికారిక లెక్కల ప్రకారం.. బీజేపీ 89 సీట్లు గెలుచుకుంది. ఆ పార్టీకి 11,79,273 ఓట్లు పోలయ్యాయి. 21.58 శాతం ఓటింగ్ షేర్ సాధించింది. గెలిచిన అభ్యర్థుల్లో బీజేపీ ఓట్ షేర్ 45.22 శాతంగా ఉంది. దీంతో ఏకైక పెద్దపార్టీగా బీజేపీ నిలిచింది. బీజేపీ భాగస్వామి పార్టీ అయిన శివసేన(షిండే వర్గం) 29 సీట్లు గెలుచు కుంది. 2,77,326 ఓట్లు సాధించింది. మొత్తం ఓట్ షేర్‌లో 5 శాతం దక్కించు కుంది. బీజేపీ-శివసేన(షిండే) కలిసి బీఎంసీలో అతిపెద్ద కూటమిగా నిలిచింది. ఎంఎన్ఎస్‌తో కలిసి పోటీ చేసిన శివసేన (యూబీటీ) 65 సీట్లు గెలుచుకుంది. యూబీటీ సారథ్యంలోని సేనకు 7,17,735 ఓట్లు వచ్చాయి. మొత్తం పోలైన ఓట్లలో ఇది 13.13 శాతం. ఎంఎన్ఎస్ 6 సీట్లు దక్కించుకుంది. 74,946 ఓట్లు గెలుచుకుని.. 1.37 శాతం ఓట్ షేర్ సంపాదించింది. కాంగ్రెస్ పార్టీ 24 సీట్లు గెలుచుకుని 4.44 శాతం ఓట్ షేర్ సాధించింది. ఇతర పార్టీల్లో ఎఐఎంఐఎం 8 సీట్లతో 68,072 ఓట్లు సాధించింది. ఎన్‌సీపీ 3 సీట్లు, సమాజ్‌వాదీ పార్టీ 2 సీట్లు, ఎన్‌సీపీ(శరద్‌చంద్ర పవార్) పార్టీ ఒక సీటు గెలుచుకున్నాయి.

# ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడంలో ఎన్డీఏ సర్కార్ ఫెయిల్ ఇండౌర్‌పై రాహుల్ ఎద్దేవా




**మధ్యప్రదేశ్:** ఇండౌర్‌లో జరిగిన కలుషిత నీటి మరణాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భాగీరథ్‌పుర ప్రాంతంలో కలుషిత జలాలు తాగి ఆస్పత్రి పాలైన బాధితులను రాహుల్ పరామర్శించారు. ఇటీవల భాగీరథ్‌పుర ప్రాంతంలో మురుగు కలిసిన నీళ్ల తాగడంతో డయేరియా, వాంతుల బారిన పడి నగరంలో ఏడుగురు మృతి చెందారు. పలువురు ఆస్పత్రి పాలైయ్యారు. ఈ నేపథ్యంలో బాధితులు చికిత్స పొందుతున్న బాంబే ఆస్పత్రికి వెళ్లిన రాహుల్ వారిని కలుసుకున్నారు. స్వచ్ఛమైన తాగునీరు కూడా లేని స్మార్ట్ సిటీ: రాహుల్‌బాధితులతో మట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. బాధితులకు ధైర్యం చెప్పిన రాహుల్ గాంధీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి భాగీరథ్‌పుర్ ప్రాంతానికి వెళ్లిన రాహుల్ బాధిత కుటుంబాలతో మాట్లాడారు. తర్వాత మీడియాతో మాట్లాడిన రాహుల్, ఇండౌర్ స్వచ్ఛమైన తాగునీరు కూడా లేని ఒక కొత్త నమూనా స్మార్ట్ సిటీ అని ఎద్దేవా చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడం, కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని రాహుల్ ఆరోపించారు.రాజకీయం కాదు, మద్దతు ఇవ్వడానికే వచ్చా!"చాలా నగరాల్లో ఇదే జరుగుతోంది. స్వచ్ఛమైన నీటిని అందించడం, కాలుష్యాన్ని నియంత్రించడమనేది ప్రభుత్వ బాధ్యత. వీటిని ప్రభుత్వం నెరవేర్చడం లేదు. ఇక్కడ ప్రభుత్వానికి బాధ్యత ఉంటే దానిని వారు నిర్వర్తించాలి. వీళ్లు(బాధితులు) అదే కోరుకుంటున్నారు. వారికి మద్దతు ఇవ్వడానికే వచ్చాను. ఇందులో ఎలాంటి రాజకీయం లేదు. విపక్ష నేతగా ఇక్కడికి వచ్చాను. ఇక్కడ ప్రజలు చనిపోతున్నారు. ఇక్కడ ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందడం లేదు" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అభ్యంతరం లేదన్న రాహుల్"ప్రజల సమస్యలను లేవనెత్తి, వారికి మద్దతు ఇవ్వడానికి వచ్చాను. ఇందులో ఎటువంటి తప్పులేదు. ఇది నా బాధ్యత. వారికి సహాయం చేయడానికి, వారికి అండగా నిలబడటానికి నేను ఇక్కడ ఉన్నాను. మీరు దీన్ని ఎలా పిలిచినా నాకు పర్వాలేదు. కావాలంటే దీన్ని రాజకీయమని పిలవండి. నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. నేను వీరికి మద్దతు ఇవ్వడానికి వచ్చాను. వీరికి స్వచ్ఛమైన మంచినీటిని అందించాలి" అని రాహుల్ డిమాండ్ చేశారు.నిందలు వేయడంలో బీజేపీ సర్కార్ బిజీమరోవైపు, బీజేపీ ప్రభుత్వం నిందలు వేయడంలోనే బిజీగా ఉందని కాంగ్రెస్ పార్టీ మధ్య ప్రదేశ్ అధ్యక్షుడు జితు పట్వారీ ఆరోపించారు. మధ్యప్రదేశ్‌ను 20 ఏళ్లకు పైగా పాలిస్తున్న బీజేపీ, తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారి బాధను అర్థం చేసుకోలేదంటూ మండిపడ్డారు. కానీ రాహుల్ గాంధీ మాత్రం అర్థం చేసుకుంటారని అన్నారు. "ఇండౌర్?లో విషపూరిత నీటి కారణంగా అనేక మరణించారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం, నిందలు, ప్రతినిందల రాజకీయాల్లో నిమగ్నమై ఉంది. రాష్ట్రంలో 20 సంవత్సరాలకు పైగా బీజేపీ పాలన ఉంది. ఇండౌర్? నగరంలో బీజేపీ నేతృత్వంలోని మున్సిపల్ కార్పొరేషన్ సుమారు 25 సంవత్సరాలుగా ఉంది. ఆ నియోజకవర్గాన్ని 30 సంవత్సరాలకుపైగా బీజేపీ ఎంపీ పాలించారు . కానీ స్వచ్ఛమైన (శుభ్రమైన) తాగునీరు అందించడంలో విఫలమయ్యారు" అంటూ విమర్శలు గుప్పించారు."ఇండౌర్?కు రాహుల్ గాంధీ రావడం వెనుక ఉద్దేశ్యం ఇక్కడ జరిగిన సంఘటనలో బాధితుల కుటుంబాలకు సంఘీభావం తెలియజేయడం, వారితో కలిసి ఘటన వెనుక ఉన్న కారణాలు ఏమిటో అట్టడుగు స్థాయిలో అర్థం చేసుకోవడం. నిస్సందేహంగా ఏడుగురు మరణించడం ఇండౌర్?పై ఒక మచ్చ. రాజ్యాంగం మనకు పరిశుభ్రమైన నీటిని పొందే హక్కును ఇస్తుంది. ఇది మున్సిపల్ కార్పొరేషన్ బాధ్యత. కానీ నీరు ఎందుకు అందించడం లేదు?" అంటూ ప్రశ్నించారు.

# 150 వసంతాల వందేమాతరం థీమ్‌తో రిపబ్లిక్ డే పరేడ్ వారసత్వాన్ని చాటేలా 30 శకటాల ప్రదర్శన



**ఢిల్లీ :** 150 వసంతాల వందేమాతరం అనే థీమ్‌తో ఈసారి దేశ రాజధాని ఢిల్లీ లో రిపబ్లిక్ డే పరేడ్ జరగనుంది. ఈసందర్భంగా జాతీయ గేయం వందేమాతరానికి సంబంధించిన పెయింటింగ్‌లను ప్రదర్శిస్తారు. పుష్పాలంకరణలు చేస్తారు. సాంస్కృతిక కళా ప్రదర్శనలను నిర్వహిస్తారు. వందేమాతరాన్ని దేశానికి అందించిన బంకిమ్ చంద్ర ఛటర్జీకి నివాళులు అర్పిస్తారు. పరేడ్ ముగింపు కార్యక్రమంలో వందేమాతరం అని రాసి ఉన్న బ్యానర్‌ను భారీ సైజు బెలూన్లతో గాలిలోకి విడుదల చేస్తారు.వివిధ రంగాలకు చెందిన 10వేల మందికిపైగా ప్రత్యేక అతిథులకు పంపనున్న జనవరి 26 పరేడ్ ఆహ్వాన పత్రాలపై 150 వసంతాల వందేమాతరం థీమ్‌ను అద్దంపట్టే లోగో కూడా ఉంటుంది. దేశ సాంస్కృతిక వారసత్వాన్ని, ప్రస్తుత వికాసాన్ని చాటిచెప్పేలా 30 శకటాలను పరేడ్‌లో ప్రదర్శించనున్నారు. స్వతంత్రతా కా మంత్ర్ - వందే మాతరం, సమృద్ధి కా మంత్ర్ - ఆత్మనిర్భర్ భారత్ అనే థీమ్అబ్రీశ్రీతో కూడిన శకటాలను పరేడ్ కోసం సిద్ధం చేస్తున్నారు. ఈసారి భారత రిపబ్లిక్ డే పరేడ్అబ్రీశ్రీలో ముఖ్య అతిథులుగా యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లీయెన్ పాల్గొననున్నారు.కర్తవ్య పథ్ ఆవరణలో తేజేంద్ర కుమార్ మిత్రా పెయింటింగ్స్‌రిపబ్లిక్ డే పరేడ్ జరగనున్న కర్తవ్య పథ్ ఆవరణ చుట్టూ ప్రముఖ చిత్రకారుడు తేజేంద్ర కుమార్ మిత్రా గీసిన వందేమాతరం పెయింటింగ్‌ల ప్రింట్లను ప్రదర్శిస్తామని సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. వందేమాతర గేయంలోని ప్రారంభ వాక్యాలతో ఆయన అద్భుతంగా గీసిన పెయింటింగ్‌లు 1923లోనే 'వందే మాతరం ఆల్బమ్లుఅబ్రీశ్రీలో ప్రచురితమయ్యాయని తెలిపారు. 103 ఏళ్ల తర్వాత ఇప్పుడు వాటన్నింటిని చూసే అవకాశం పరేడ్‌కు వచ్చే వారికి లభిస్తుందన్నారు. భారత సైన్యం, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఆర్‌పీఎఫ్) కలిసి జనవరి 19 నుంచి 26 వరకు వందేమాతరం థీమ్‌తో దేశంలోని 120కిపైగా నగరాల్లోని 235 ప్రాంతాల్లో బ్యాండ్ పర్ఫామెన్స్‌లు ఇస్తాయని తెలిపారు.ఏ థీమ్‌తో ఏ శకటం ?రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రదర్శించనున్న 30 శకటాలలో 17 శకటాలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందినవి. మిగతా 13 శకటాలు వివిధ సంబంధించినవి.మొత్తం 30 శకటాలలో దాదాపు 2,500 మంది కళాకారులు ప్రదర్శనలు ఇవ్వనున్నారు.గుజరాత్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల శకటాలు వందేమాతరం థీమ్‌తో ఉంటాయి.భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామం థీమ్‌తో బంగాల్ శకటం ఉంటుంది.కేంద్ర హౌజింగ్, పట్టణ వ్యవహారాల శాఖ శకటంపై 150 వసంతాల వందేమాతరం థీమ్‌ను పూల అలం కరణతో ప్రదర్శించనున్నారు.వందేమాతరం : దేశపు ఆత్మఘోష అనే ప్రదర్శించనుంది.ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో రక్షణ శాఖ శకటాన్ని ప్రదర్శించనుంది. భారత త్రివిధ దళాల ఉమ్మడి శౌర్య పరాక్రమాలను చూపేలా ఈ శకటం ఉంటుంది.అసోం రాష్ట్రం ఆశిరాకాండి అనే కళా గ్రామాన్ని శకటంలో ప్రదర్శించను ంది.మహారాష్ట్ర శకటంలో గణేశ్ మహోత్సవ్‌ను ఆత్మనిర్భరతకు ప్రతీకగా చూపనున్నారు.నేల నుంచి సిలికాన్ దాకా అనే థీమ్‌తో ఒడిశా శకటం ఉండనుంది. వికాసాన్ని, సంప్రదాయంతో ముడి పెట్టి చూపడం దీని లక్ష్యం.ఈవీ తయారీ హబ్‌గా భారత్ ఎదుగుతున్న తీరును అద్దంపట్టేలా తమిళనాడు శకటం ఉంటుంది.వాటర్ మెట్రో, 100 శాతం డిజిటల్ పాలనను అద్దంపట్టేలా కేరళ శకటం ఉంటుంది.హార్న్‌బిల్ పండుగను సాంస్కృతిక ఘనత, పర్యాటక ఆకర్షణ, ఆత్మని ర్భరతలకూ చూపే శకటాన్ని నాగాలాండ్ ప్రదర్శించనుంది.

# చాబహార్ పోర్టుపై అమెరికాతో సంప్రదింపులు జరుపుతున్నాం




**ఢిల్లీ :** ఇరాన్‌లోని వ్యూహాత్మకమైన చాబహార్ ఓడరేవు అభివృద్ధి విషయంలో భారత్ వ్యూహాత్మంగా అడుగులు వేస్తోంది. ఇరాన్‌తో వ్యాపార సంబంధాలు కొనసాగించే దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం అదనపు సుంకాలను విధిస్తామని ప్రకటించిన నేపథ్యంలో, భారత్ తన ప్రయోజనా ను కాపాడుకోవడానికి అమెరికాతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్?ధీర్ జైస్వాల్ తెలిపారు. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్‌లోని ప్రస్తుత పరిస్థితిని వివరించారు.'ఇరాన్ దక్షిణ తీరంలో ఉన్న సిస్తాన్--బలూచిస్థాన్ ప్రావిన్స్‌ని చాబహార్ పోర్టు అభివృద్ధిలో భారత్ కీలక భాగసామ్యమిగా ఉంది. ఈ పోర్టు భారత్‌కు అఫ్ఘనిస్థాన్, మధ్య ఆసియా దేశాలతో నేరుగా వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకునే వ్యూహాత్మక పోర్టుగా ఇండియా భావిస్తోంది. గత ఏడాది సెప్టెంబర్‌లో ఇరాన్‌పై అమెరికా కఠిన ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ చాబహార్ పోర్టు ప్రాజెక్టు విషయంలో భారత్‌కు ఆరు నెలల మినహాయింపు ఇచ్చింది. ఈ మినహాయింపు 2026 ఏప్రిల్ 26తో ముగియనుంది. దీనిపై మేము అమెరికాతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తున్నాం' చాబహార్ పోర్టుపై మీడియా ప్రశ్నకు రణ్?ధీర్ జైస్వాల్ స్పందించారు.అమెరికా తాజా టారిఫ్ ప్రకటనల నేపథ్యంలో భారత్ ఈ ప్రాజెక్టు నుంచి వెనక్కు తగ్గే ఆలోచనలో ఉందన్న వార్తలు వచ్చినప్పటికీ రణ్?ధీర్ జైస్వాల్ దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ క్రమంలో చాబహార్ పోర్ట్ ప్రాజెక్ట్‌కు భారత్ ఇస్తామన్న సుమారు 120 మిలియన్ డాలర్లను బదిలీ చేసే ప్రక్రియలో ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా, చాబహార్ ఓడరేవు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి ఒక కొత్త స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేసే అవకాశాన్ని కూడా భారత్ పరిశీలిస్తోంది. అయితే దీనికి అమెరికా ఏమేరు ఒప్పుకుంటుందనేది చూడాలి.

# టీమిండియా 5 ఏళ్ల రికార్డు మటాష్ అవుతుందా



భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న వన్డే సిరీస్ ఇప్పుడు క్లైమాక్స్‌కు చేరుకుంది. రేపు (ఆదివారం, జనవరి 18) ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో జరగబోయే మూడో వన్డే ఇరు జట్లకు చావో రేవో లాంటిది. వడోదరలో జరిగిన మొదటి మ్యాచ్‌లో టీమిండియా గెలవగా, రాజ్‌కోట్‌లో జరిగిన రెండో వన్డేలో కివీస్ పుంజుకుని సిరీస్‌ను 1-1తో సమం చేసింది. దీంతో రేపటి మ్యాచ్‌లో గెలిచిన వారే సిరీస్ విజేతలుగా నిలుస్తారు. మరి టీమిండియా తన కోటను కాపాడుకుంటుందా? లేక న్యూజిలాండ్ చరిత్ర సృష్టిస్తుందా? అన్నది ఉత్కంఠగా మారింది.భారత జట్టుకు తన సొంత గడ్డపై తిరుగులేని రికార్డు ఉంది. మార్చి 2019 తర్వాత ఇప్పటివరకు టీమిండియా స్వదేశంలో ఒక్క వన్డే సిరీస్ కూడా ఓడిపోలేదు. అప్పట్లో ఆస్ట్రేలియాపై తలపడినప్పుడు మాత్రమే సిరీస్ కోల్పోయింది. అయితే ఇప్పుడు ఆ ఐదేళ్ల నాటి అజేయ రికార్డుకు ముప్పు పొంచి ఉంది. అటు న్యూజిలాండ్ జట్టుకు కూడా ఇది చారిత్రాత్మక అవకాశం. 1989 నుంచి కివీస్ జట్టు భారత్‌లో పర్యటిస్తున్నప్పటికీ, ఇక్కడ ఒక్క వన్డే సిరీస్ కూడా గెలవలేదు. ఒకవేళ రేపు గెలిస్తే, కివీస్ కెప్టెన్, జట్టు చరిత్ర పుటల్లోకి ఎక్కుతారు.టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఇది అగ్నిపరీక్ష. ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టు కొన్ని చేదు జ్ఞాపకాలను చవిచూసింది. శ్రీలంకలో వన్డే సిరీస్ ఓడిపోవడం, స్వదేశంలో టెస్టు మ్యాచ్‌ల్లో పరాజయం పాలవ్వడం వంటివి గంభీర్ నాయకత్వంపై విమర్శలకు తావిచ్చాయి. రేపు గనుక సిరీస్ చేజారితే, గంభీర్ ఖాతాలో మరో అవాంఛిత రికార్డు చేరుతుంది. కాబట్టి కోచ్‌గా ఆయన రేపటి మ్యాచ్‌ను చాలా సీరియస్‌గా తీసుకుంటున్నారు.రెండో వన్డేలో భారత్ ఓటమికి ప్రధాన కారణం న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ సెంచరీ మాత్రమే కాదు, మధ్య ఓవర్లలో భారత స్పిన్నర్లను కివీస్ సమర్థవంతంగా ఎదుర్కోవడం. ముఖ్యంగా భారత బ్యాటర్లు కూడా స్పిన్ బౌలింగ్‌లో తడబడుతున్నారు. స్ట్రైక్ రొటేట్ చేయడంలో విఫలమవుతూ అనవసర ఒత్తిడికి గురవుతున్నారు. ఇండోర్ స్టేడియం బౌండరీలు చాలా చిన్నవి. ఇక్కడ బౌలర్లకు సహాయం చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి బ్యాటర్లు రెచ్చిపోవడం ఖాయం. ఇలాంటి పరిస్థితుల్లో స్పిన్నర్ల పాత్రే కీలకం కానుంది.భారత బ్యాటింగ్ లైనప్ చాలా పటిష్టంగా ఉన్నప్పటికీ, ఫీల్డింగ్, బౌలింగ్‌లో చిన్న తప్పులు జరిగినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. కివీస్ జట్టు అటాకింగ్ గేమ్ ఆడుతోంది. ఇరు జట్లూ సమ ఉజ్జీలుగా కనిపిస్తుండటంతో క్రికెట్ అభిమానులకు రేపు పసందైన వినోదం గ్యారెంటీ. భారత ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి ఆడితేనే ఈ సిరీస్ మన సొంతమవుతుంది.చెల్లించుకోక తప్పదు. కివీస్ జట్టు అటాకింగ్ గేమ్ ఆడుతోంది. ఇరు జట్లూ సమ ఉజ్జీలుగా కనిపిస్తుండటంతో క్రికెట్ అభిమానులకు రేపు పసందైన వినోదం గ్యారెంటీ. భారత ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి ఆడితేనే ఈ సిరీస్ మన సొంతమవుతుంది.

# ఓవర్ యాక్షన్ చేస్తే ఊరుకుంటారా వెక్కిరించబోయి వికెట్ పారేసుకున్న పాక్ క్రికెటర్




: పాకిస్థాన్ క్రికెటర్లకు ఈ మధ్య కాలం అస్సలు కలిసి రావడం లేదు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ నుంచి బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ వరకు ఎక్కడ చూసినా పాక్ ఆటగాళ్లకు అవమానాలే ఎదురవుతు న్నాయి. తాజాగా బంగ్లాదేశ్ లీగ్‌లో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ చేసిన ఓ అత్యుత్సాహం ఇప్పుడు సోషల్ మీడియాలో నవ్వులపాలు చేస్తోంది. బౌలర్‌ను వెక్కిరించబోయి తనే బలికావడమే కాకుండా, ప్రత్యర్థి బౌలర్ చేతిలో ఘోరమైన అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది.బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో రాజ్‌షాహి వారియర్స్ తరపున ఆడుతున్న సాహిబ్జాదా ఫర్హాన్, సిల్హెట్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వింతగా ప్రవర్తించాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో బంగ్లాదేశ్ బౌలర్ రుయెల్ మియా వేసిన బంతిని ఫర్హాన్ డిఫెండ్ చేశాడు. బంతి బౌలర్ దగ్గరకు వెళ్లగానే, ఫర్హాన్ తన చేతిని ముఖం ముందుకు తెచ్చి హాలీవుడ్ రెజ్లర్ జాన్ సీనా స్టైల్లో యు కాంట్ సీ మీ అంటూ బౌలర్‌ను వెక్కిరించాడు. తనేదో తోపు బ్యాటర్ లాగా బౌలర్‌ను కించపరిచేలా ప్రవర్తించడం స్టేడియంలో ఉన్న వారందరినీ ఆశ్చర్యపరిచింది.ఫర్హాన్ చేసిన ఈ వెటకారానికి రుయెల్ మియా సరైన సమాధానం ఇచ్చాడు. మరుసటి బంతికే ఫర్హాన్ భారీ షాట్ కొట్టబోయి షార్ట్ థర్డ్ మ్యాన్ ఫీల్డర్ కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. కేవలం 12 బంతుల్లో 14 పరుగులు చేసిన ఫర్హాన్, తల పట్టుకుని పెవిలియన్ వైపు నడిచాడు. అయితే ఇక్కడ అసలైన ట్విస్ట్ బౌలర్ సెలబ్రేషన్. వికెట్ తీసిన రుయెల్ మియా, దూకుడుగా ప్రవర్తించకుండా టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చహల్ ఫేమస్ స్టైల్లో మైదానంలో పడుకుని వింతగా సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.కేవలం ఫర్హాన్ మాత్రమే కాదు, ఇతర పాక్ స్టార్లు కూడా విదేశీ లీగ్ లలో విమర్శల పాలవుతున్నారు. బిగ్ బాష్ లీగ్‌లో షాహీన్ అఫ్రిదీ ఒకే ఓవర్‌లో రెండు బీమర్లు వేసి బౌలింగ్ నుంచి నిషేధానికి గురయ్యాడు. అటు మహ్మద్ రిజ్వాన్ నెమ్మదిగా ఆడుతున్నాడని కెప్టెన్ అతడిని రిటైర్డ్ అవుట్ చేయగా, బాబర్ ఆజంకు సింగిల్ ఇచ్చేందుకు స్టీవ్ స్మిత్ నిరాకరించడం పెద్ద దుమారం రేపింది. పాక్ ఆటగాళ్ల ప్రవర్తన, వారి ఆటతీరు చూస్తుంటే.. "తినడం, పడుకోవడం, అవమానపడటం.. మళ్ళీ చేయడం" అన్నట్లుగా మారిపోయిందని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.




# అగార్కర్ చేత అబద్ధం చెప్పించారా?


భారత క్రికెట్‌లో ఇప్పుడు ఒక సంచలన చర్చ నడుస్తోంది. టీమిండియాకు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని అందించిన కెప్టెన్ రోహిత్ శర్మను అనూహ్యంగా ఆ పదవి నుంచి తొలగించడం పెను దుమారం రేపుతోంది. సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్ ఈ నిర్ణయాన్ని ప్రకటించినప్పటికీ, దీని వెనుక హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. టీ20 ప్రపంచకప్ గెలిపించి, తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీని కూడా ముద్దాడిన రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తీసేయడం వెనుక పెద్ద కుట్ర ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని యువ రక్తాన్ని ప్రోత్సహించాలనే నెపంతో శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించారు. అయితే, అజిత్ అగార్కర్ లాంటి బలమైన వ్యక్తిత్వం ఉన్న లీడర్ కూడా గౌతమ్ గంభీర్ ఒత్తిడికి లోనయ్యారా? అనే ప్రశ్నను మనోజ్ తివారీ లేవనెత్తారు. "అగార్కర్ తనంతట తానుగా ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకోలేడు, దీని వెనుక కోచ్ ఇన్‌పుట్స్ ఖచ్చితంగా ఉండి ఉంటాయి" అని తివారీ కుండబద్దలు కొట్టారు.రోహిత్ శర్మ వయస్సు 38 ఏళ్లు కావొచ్చు, కానీ అతని ఫిట్‌నెస్, ఫామ్ మాత్రం అద్భుతంగా ఉన్నాయి. మూడు డబుల్ సెంచరీలు బాదిన రికార్డు ఉన్న ఆటగాడిని, నిస్వార్థంగా ఆడే కెప్టెన్‌ను మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. మనోజ్ తివారీ మాట్లాడుతూ.. "రోహిత్ లాంటి దిగ్గజానికి ఇది తీరని అవమానం. వరుసగా రెండు ఐసీసీ ట్రోఫీలు అందించిన కెప్టెన్‌ను తొలగించడానికి ఎలాంటి క్రికెట్ లాజిక్ సరిపోదు. అసలు టీమిండియా ఆడే విధానం చూస్తుంటే నాకు వన్డేలు చూడాలనే ఆసక్తి కూడా పోయింది" అని తన ఆవేదన వ్యక్తం చేశారు.శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించడం భవిష్యత్తుకు మంచిదే కావొచ్చు, కానీ రోహిత్ శర్మ ఇంకా ఆడాలని కోరుకుంటున్నప్పుడు అతడిని బలవంతంగా పక్కన పెట్టడం క్రీడాకారుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రోహిత్ తన బ్యాట్‌తో సమాధానం చెబుతున్నా, మేనేజ్‌మెంట్ మాత్రం వయస్సు కారణాన్ని సాకుగా చూపిస్తోందనే విమర్శలు వస్తున్నాయి. అశ్విన్ వంటి సీనియర్లు కూడా మేనేజ్‌మెంట్ నిర్ణయాలపై అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తుండటం టీమ్ ఇండియాలో అంతర్గత విభేదాలు ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధర! కొనాలనుకుంటే ఇదే రైట్ టైమా




గత కొంత కాలంగా దూసుకెళ్తున్న బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల కనిపించింది. శనివారం నాటికి 10 గ్రాముల బంగారంపై రూ.10 తగ్గి.. ప్రస్తుతం రూ.1,43,390లుగా ఉంది. త్వరలోనే పెళ్లిళ్ల సీజన్ రానుండటంతో చాలా మంది బంగారం ధరలపై బాగా ఫోకస్ పెట్టారు. స్వల్పంగా తగ్గినా కూడా కొనేద్దామనే ప్లాన్‌లో ఉన్నారు. అయితే భవిష్యత్తులో ధర పెరుగుతుందా? తగ్గుతుందా? అనే అనిశ్చితి మాత్రం అలాగే కొనసాగుతోంది. మరి ఈ రోజు ఏ నగరంలో ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..చెన్నైలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,432, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,229, అలాగే 18 క్యారెట్ల ధర రూ.11,049లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754ఢిల్లీలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,354, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,159, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,769కోల్‌కతాలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754బెంగళూరులో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754హైదరాబాద్లో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754కేరళలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754పుణేలో 24 క్యారెట్ల ఒక గ్రామ బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754వడోదరలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,344, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,149, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,759అహ్మదాబాద్లో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,344, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,149, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,759జైపూర్లో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,354, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,159, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,769లక్నోలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,354, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,159, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,769కోయంబత్తూర్లో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,432, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,229, అలాగే 18 క్యారెట్ల ధర రూ.11,049మధురైలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,432, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,229, అలాగే 18 క్యారెట్ల ధర రూ.11,049విజయవాడలో 24 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.14,339, 22 క్యారెట్ల బంగారం ధర రూ.13,144, అలాగే 18 క్యారెట్ల ధర రూ.10,754

# ఆర్బీఐ మరో బిగ్ డెసిషన్ బ్యాంక్ కస్టమర్లకు భారీ ఊరట ఇక నుంచి మరింత వేగంగా




ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకుల కస్టమర్లకు ఉపయో గపడేలా ఓ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి బ్యాంకుల కస్టమర్లకు ఏదైనా సమస్య ఉన్నా లేదా ఏదైనా ఫిర్యాదు చేయాలన్నా మరింత సులువు అవుతుంది. ఇప్పటివరకు బ్యాంకులకు సంబంధించి కస్టమర్లు ఏదైనా ఫిర్యాదు చేయాలంటే ఆర్బీఐ అంబుడ్స్‌మెన్‌కు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. అయితే ఇక నుంచి ఆ సమస్య ఉండదు. ఇకపై ప్రతీ బ్యాంకులో అంబుడ్స్‌మెన్ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీని వల్ల బ్యాంకు కస్టమర్లు తమ సమస్యలు, ఫిర్యాదులను అందించవచ్చు. ఇందుకు సంబంధించి ఆర్బీఐ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.ఆర్బీఐ కొత్త మార్గదర్శకాలుదేశంలోని బ్యాంకులు, ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థలు, ఇతర ఫైనాన్స్ సంస్థలు తప్పనిసరిగా వినియోగదారుల సమస్యల పరిష్కారం, ఫిర్యాదులకు సొంతగా అంబుడ్స్‌మెన్ ఏర్పాటు చేసుకోవాలి. ప్రతీ బ్యాంక్ ఇంటర్నల్‌గా అంబుడ్స్‌మెన్ సేవలు అందించాలి. కమర్షియల్ బ్యాంకులతో పాటు స్మాల్ ఫైనాన్స్ సంస్థలు, పేమెంట్ బ్యాంక్స్, ఎన్‌ఎఫ్‌బీసీలు, నాన్ బ్యాంక్ ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ యూజర్స్, క్రెడిట్ ఇర్ఫర్మేషన్ కంపెనీలన్నీ ఈ మార్గదర్శకాలు పాటించాలని ఆర్బీఐ సూచించింది. అంబుడ్స్‌మెన్‌లో ఉన్నతస్థాయి అధికారి లేదా పదవీ విరమణ చేసిన అధికారిని నియమించాలి. బ్యాంక్ నిబంధనలు, వినియోగదారులకు ఉండే హక్కుల గురించి అవగాహన కలిగిన వారిని అంబుడ్స్‌మెన్‌లో నియమించాలి. కనీసం వీటిల్లో వారికి ఏడేళ్ల అనుభవం కలిగి ఉండాలని ఆర్బీఐ తన నిబంధనల్లో పేర్కొంది.బ్యాంకుల అంబుడ్స్‌మెన్ అందించే సేవలుఅయితే బ్యాంకుల్లో ఉండే అంబుడ్స్‌మెన్‌లు నేరుగా కస్టమర్ల నుంచి ఫిర్యాదులు స్వీకరించవు. బ్యాంక్ పరిశీలించిన, పాక్షింగా పరిష్కరించబడిన లేదా తిరస్కరించిన ఫిర్యాదులను మాత్రమే స్వీకరిస్తారు. వినియోగదారుల కంప్లైంట్‌ను రిజెక్ట్ చేసేముందు అత్యున్నత స్థాయి అధికారి అంబుడ్స్‌మెన్ పరిశీలిన జరపాల్సి ఉంటుందని ఆర్బీఐ స్పష్టం చేసింది. బ్యాంక్ ఏదైనా సమస్యను రిజెక్ట్ చేసినా లేదా పాక్షింగా పరిష్కరించినా వెంటనే అది బ్యాంకుల్లోని ఇంటర్నల్ అంబుడ్స్‌మెన్‌కు ఫార్వర్డ్ అవుతుంది. ఈ కొత్త మార్గదర్శకాలను బ్యాంకులు అమలు చేస్తున్నాయా.. లేదా అనేది ఆర్బీఐ ఎప్పుటికప్పుడు పరిశీలిస్తూ ఉంటుంది.

# సైబర్ నేరాల్లో డబ్బులు పోగొట్టుకునేవారికి నో టెన్షన్




దేశవ్యాప్తంగా రోజురోజుకి సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సైబర్ నేరాలపై దేశంలోని ప్రజలందరూ ఫిర్యాదు చేసేందుకు కేంద్రం సైబర్ క్రైమ్ పోర్టల్‌ను ఎప్పటినుంచో అందుబాటులోకి తెచ్చింది. అలాగే యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. వీటి ద్వారా సైబర్ నేరాలకు సంబంధించి ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో ఈ వ్యవస్థను మరింత పటిష్టం చేసి ప్రజలకు త్వరతగిన సహాయం అందించేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ సైబర్ నేర నివేదిక పోర్టల్‌లోని సైబర్ ఫైనాన్షియల్ క్రైమ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌కు తాజాగా ఆమోదం తెలిపింది.ప్రజలకు రిలీఫ్ఈ కొత్త స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజల్ వల్ల సైబర్ నేరాల బారిన పడి డబ్బులు నష్టపోయినవారికి ఊరట లభించింది. రూ.50 వేల కంటే తక్కువ మొత్తంతో జరిగిన చిన్నస్థాయి సైబర్ మోసాలకు కోర్టు ఆదేశం లేకుండానే బాధితులకు రీఫండ్ వెంటనే అందించవచ్చు. కోర్టు లేదా రిస్టోరేషన్ ఆర్డర్ లేని సమయంలో బ్యాంకులు విధించిన హోల్డులను 90 రోజుల్లోగా తొలగించాల్సి ఉంటుంది. దీని వల్ల బాధితులకు వెంటనే నిధులు అందుతాయి. హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ డేటా ప్రకారం.. గత ఆరేళ్లల్లో ప్రజలు రూ.52,976 కోట్లకు పైగా నష్టపోయారు. దీంతో కేంద్రం తీసుకున్న కొత్త ప్రొసీజర్ వల్ల బాధితులకు త్వరతగిన సహాయం అందుతుందని, వారితో విశ్వాసాన్ని పెంపొందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నిజమైన బ్యాంకు అకౌంట్లపై అనవసర ఫ్రీజ్‌లను తగ్గించడం, నిర్ధారిత మోసాలపై వేగవంతమైన చర్యలకు తాజాగా నిర్ణయాలు దోహదపడుతాయని అంతటున్నారు. అలాగే కొత్త రూల్స్ వల్ల బ్యాంకులు, పేమెంట్ అగ్రిగేటర్లు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు, స్టాక్ ట్రేడింగ్ యాప్‌లతో పాటు మ్యూచువల్ ఫండ్ సంస్థలు సైబర్ నేరాలపై ప్రజలు ఫిర్యాదు నమోదైనప్పుడు అనుసరించాల్సిన పద్దతి, కాలపరిమితి ప్రక్రియ గురించి స్పష్టమైన స్పష్టత వచ్చిందన్నారు.తెలుగు రాష్ట్రాలకు ప్రయోజనంకేంద్రం తీసుకొచ్చిన ఈ కొత్త రూల్స్ వల్ల తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చూకూరనుంది. తెలుగు రాష్ట్రాల్లో డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఈ-కామర్స్ వినియోగం ఎక్కువగా ఉంది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల్లో డిజిటల్ లావాదేవీలు భారీగా పెరిగాయి. దీంతో సైబర్ మోసాల ఫిర్యాదులు కూడా ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ కొత్త నిర్ణయం త్వరగా సమస్య పరిష్కారం అవ్వడంతో పాటు వేగంగా నిధులు అందుతాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను పరిశ్రమ నిపుణులు స్వాగతిస్తున్నారు. జియోటస్.కామ్ సీఈఓ విక్రమ్ సుబ్బురాజ్ మాట్లాడుతూ.. "ఫైనాన్షియల్ టెక్నాలజీ రంగం మొత్తానికి (ఎక్స్చేంజ్‌లు, పేమెంట్ ప్లాట్‌ఫారమ్‌లు, డిజిటల్ ఆసెట్ మధ్యవర్తులు సహా), న్యాలో పేర్కొన్న ఏకరీతి ఫిర్యాదు పరిష్కార, నిధుల పునరుద్ధరణ వ్యవస్థ అనిశ్చితిని తగ్గించి, భాగస్వాముల బాధ్యతలను సమన్వయం చేసి, విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. మధ్యవర్తులు మరియు చట్ట అమలు సంస్థల మధ్య సమన్వయంతో కూడిన ఎస్కలేషన్ నిర్మాణం, నిజమైన ఖాతాలపై అనవసర ఫ్రీజ్‌లను తగ్గించడంతో పాటు, నిర్ధారిత మోసాలపై వేగవంతమైన చర్యలకు దోహదపడుతుంది." అని తెలిపారు.

# ఇద్దరి మధ్య గొడవలు



హీరోగా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత షయకపాత్రలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నటుడు శివ బాలాజీ. ఎన్నో సినిమాల్లో ఆయన నటించి మెప్పించాడు. హీరోగా ఒకటి రెండు సినిమాల్లో నటించనప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోయాడు. అదే సమయంలో అల్లు అర్జున్ హీరోగా వచ్చిన ఆర్య సినిమా శివ బాలాజీకి మంచి విజయంతో పాటు గుర్తింపును తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేశాడు. శంభో శివ శంభో తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేశాడు. శంభో శివ శంభో అనే సినిమాతో ఆకట్టుకున్నాడు. ఇటీవలే కన్నప్ప సినిమాలో నటించి ఆకట్టుకున్నాడు శివ బాలాజీ. శివాజీ సతీమణి మధుమిత కూడా సినీ నటే.. పలు సినిమాల్లో ఆమె నటించింది. తాజాగా ఈ జంట ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.అతనంటే నాకు పిచ్చి.. నా గది నిండా ఆ హీరో ఫొటోలే : ఫోక్ డాన్సర్ నాగ దుర్గఈ ఇంటర్వ్యూలో తమ పెళ్లి గురించి అనేక విషయాలను పంచుకున్నారు. మధుమిత, శివ బాలాజీల ప్రేమ కథలో చాలా ట్విస్ట్ లు ఉన్నాయట. వారి ప్రేమ పెళ్లికి మొదట్లో మధుమిత కుటుంబం నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఇంట్లో ఆమెను గదిలో బంధించి, ఫోన్ తీసేసుకున్నారట. మధుమిత తండ్రి లవ్ మ్యారేజ్ చేసుకున్నప్పటికీ, ఆమె తల్లికి మాత్రం వారి పెళ్లి ఇష్టంలేదట. మధుమిత మూడు రోజుల నిరాహార దీక్ష చేసిన తర్వాత.. మధుమిత తండ్రి జోక్యం చేసు కుని తల్లిని ఒప్పించడంతో వివాహం జరిగిందని మధుమిత తెలిపిం ది.ఆ ముద్దుగుమ్మకు పోటీ లేదు.. స్టార్ హీరోయిన్స్ కూడా ఆవిడనే ఫాలో అయ్యేవారన్న బాలయ్యపెళ్లైన తర్వాత మొదటి ఒకటిన్నర సంవత్సరం వారి బంధం దాదాపు విడిపోయే దశకు చేరుకుందట. అప్పటికే వారికి బాబు కూడా పుట్టాడు. వారిద్దరి మధ్య కొన్ని మనస్పర్థలు వచ్చాయట.. నా గది నిండా ఆ హీరో ఫొటోలే : ఫోక్ డాన్సర్ నాగ దుర్గఈ ఇంటర్వ్యూలో తమ పెళ్లి గురించి అనేక విషయాలను పంచుకున్నారు. మధుమిత, శివ బాలాజీల ప్రేమ కథలో చాలా ట్విస్ట్ లు ఉన్నాయట. వారి ప్రేమ పెళ్లికి మొదట్లో మధుమిత కుటుంబం నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఇంట్లో ఆమెను గదిలో బంధించి, ఫోన్ తీసేసుకున్నారట. మధుమిత తండ్రి లవ్ మ్యారేజ్ చేసుకున్నప్పటికీ, ఆమె తల్లికి మాత్రం వారి పెళ్లి ఇష్టంలేదట. మధుమిత మూడు రోజుల నిరాహార దీక్ష చేసిన తర్వాత.. మధుమిత తండ్రి జోక్యం చేసు కుని తల్లిని ఒప్పించడంతో వివాహం జరిగిందని మధుమిత తెలిపిం ది.ఆ ముద్దుగుమ్మకు పోటీ లేదు.. దారితీ సింది. గొడవలు ఎక్కువకావడంతో ఒక కజిన్ ఇచ్చిన సలహా మేరకు కొన్ని రోజులు విడివిడిగా ఉన్నారట.. చివరిగా ఇగో సమస్యలను పక్కన పెట్టి, నేరుగా మాట్లాడుకోవడం ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకున్నాం.. అని చెప్పుకొచ్చారు.


# చాలా మంది నేను చనిపోయానని అనుకుంటున్నారు



రచయితగా, నటుడిగా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్నారు ఎల్.బి.శ్రీరామ్. ఎన్నో సినిమాల్లో రకరకాల పాత్రలు చేసి ప్రేక్షకులను అలరించారు ఎల్.బి.శ్రీరామ్. తన నటనతో, కామెడీతో ప్రేక్షకులను రంజింప చేశారు. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటున్న ఎల్.బి.శ్రీరామ్ పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించారు. కాగా మొన్నామధ్య ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఎల్.బి.శ్రీరామ్ ఆసక్తికర విషయాలను బయట పెట్టారు. చాలా మంది తనను మర్చిపోతున్నారని.. ఇప్పుడు కనిపించని నటులను చనిపోయారు అని చాలా మంది అనుకుంటున్నారని.. ఎల్.బి.శ్రీరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేకమంది నటులను, ముఖ్యంగా స్రవంతి సినిమాల్లో కనిపించని వారిని, సోషల్ మీడియాలో చనిపోయారనుకొని రిప్ అంటూ తప్పుడు వార్తలు పుట్టిస్తున్నారని ఎల్.బి.శ్రీరామ్ అన్నారు.అతనంటే నాకు పిచ్చి.. నా గది నిండా ఆ హీరో ఫొటోలే : ఫోక్ డాన్సర్ నాగ దుర్గ

నేను ప్రస్తుతం సినిమాల్లో నటించడం లేదు.. నేను బతికే ఉన్నానని ఎవరికి తెలుస్తుంది.? ఎలా తెలుస్తుంది.? నిజంగానే లేడేమోరా.. ఉంటే సినిమాలో వచ్చేవాడు కదా.. అనుకునే అవకాశం ఉంది కదా.? అని అన్నారు ఎల్.బి.శ్రీరామ్. కోట్లమంది ప్రేక్షకులకు చేరువయ్యే సినిమా కంటే, తన తృప్తి కోసం చేస్తున్న షార్ట్ ఫిల్మ్‌లు ఐదు, ఆరు లక్షల మందికి చేరువవుతాయని, ఈ జనరేషన్‌కు తన ఉనికి తెలియాలంటే షార్ట్ ఫిలిమ్స్ చేయాలని అనుకున్నా.. జనాలు కూడా కనిపించని వారి గురించి ఎందుకు పట్టించుకుంటారు..?, లేనివారి గురించి ఎందుకు ఎంక్వైరీ చేయాలి.? అని అనుకుంటారని ఎల్.బి.శ్రీరామ్ అన్నారు. ఈ విషయంలో ఎవరినీ నిందించడం లేదని, తాను ఎవరి మీద ఫిర్యాదు చేయలేనని స్పష్టం చేశారు.ఆ ముద్దుగుమ్మకు పోటీ లేదు.. స్టార్ హీరోయిన్స్ కూడా ఆవిడనే ఫాలో అయ్యేవారన్న బాలయ్యకళాకారుడిగా తాను ఒకే రకమైన పాత్రలకే పరిమితం కావడానికి ఇష్టపడనని శ్రీరామ్ పేర్కొన్నారు. ఒకరైకమైన యాసతో మాట్లాడి నవ్వించా.. కొన్నాళ్ల తర్వాత అవే తరహా పాత్రలు ఎక్కువ వచ్చాయి.. అది తనకు విసుగు తెచ్చిందని ఆయన అన్నారు. డబ్బు సంపాదనకు అవకాశం ఉన్నా, కళాత్మక సంతృప్తి లేకపోతే ఒక క్షణం కూడా అక్కడ ఉండలేనని ఆయన స్పష్టం చేశారు. 'నేను ఆర్టిస్ట్ ని. అన్నీ చేయగలగాలి. ఒక్కదానికే ఫిక్స్ అయిపోకూడదు. బాగుంది.. రూపాయలు వస్తున్నాయి కదా.. హాయిగా ఉంది అనుకోకూడదు. అప్పుడు నేను డబ్బు మనిషినో, ఏదో లెక్కల మనిషినో అవుతాను తప్ప కళాకారుడిని కాను' అని అన్నారు ఎల్.బి.శ్రీరామ్.

# ఈ అందాల భామ వరుస హిట్స్ అందుకుంటున్నా గుర్తింపు మాత్రం దక్కడంలేదు.



హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది అందాల ముద్దుగుమ్మ ్ థ్రెసా.. ఈ ముద్దుగుమ్మ పూరీజగనాద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇద్దరమ్మాయిలతో అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. తొలి సినిమాలో గ్లామరస్ గా కనిపించి మెప్పించింది. హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది అందాల ముద్దుగుమ్మ కేథఅబశ్రీశ్రీరిన్ థ్రెసా.. ఈ ముద్దుగుమ్మ పూరీజగనాద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇద్దరమ్మాయిలతో అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది అందాల ముద్దుగుమ్మ కేథఅబశ్రీశ్రీరిన్ థ్రెసా.. ఈ ముద్దుగుమ్మ పూరీజగనాద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇద్దరమ్మాయిలతో అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. తొలి సినిమాలో గ్లామరస్ గా కనిపించి మెప్పించింది. సినిమా డిజాస్టర్ అయినా ఈ ముద్దుగుమ్మకు మంచి మార్కులు పడ్డాయి.. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది. కానీ సాలిడ్ సక్సెస్ మాత్రం అందుకోలేకపోయింది ఈ చిన్నది. తొలి సినిమాలో గ్లామరస్ గా కనిపించి మెప్పించింది. సినిమా డిజాస్టర్ అయినా ఈ ముద్దుగుమ్మకు మంచి మార్కులు పడ్డాయి.. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది. కానీ సాలిడ్ సక్సెస్ మాత్రం అందుకోలేకపోయింది ఈ చిన్నది. అల్లు అర్జున్ సరైనోడు, రానా నేనే రాజు నేనే మంత్రి, కళ్యాణ్ రామ్ నటించిన బింబిసార , చిరంజీవి రవితేజ నటించిన వాల్తేరు వీరయ్య సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఈ సినిమాలు మంచి విజయాలను అడ్డుకున్నాయి. అల్లు అర్జున్ సరైనోడు, రానా నేనే రాజు నేనే మంత్రి, కళ్యాణ్ రామ్ నటించిన బింబిసార , చిరంజీవి రవితేజ నటించిన వాల్తేరు వీరయ్య సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఈ సినిమాలు మంచి విజయాలను అడ్డుకున్నాయి. మెయిన్ హీరోయిన్ గానే కాదు, సెకండ్ హీరోయిన్ గానూ నటించి ఆకట్టుకుంది ఈ అందాల భామ. వరుసగా హిట్స్ అందుకుంటుంది కానీ మెయిన్ హీరోయిన్ ఆగ అనుకున్నంతగా గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోతుంది ఈ బ్యూటీ. మెయిన్ హీరోయిన్ గానే కాదు, సెకండ్ హీరోయిన్ గానూ నటించి ఆకట్టుకుంది ఈ అందాల భామ. వరుసగా హిట్స్ అందుకుంటుంది కానీ మెయిన్ హీరోయిన్ ఆగ అనుకున్నంతగా గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోతుంది ఈ బ్యూటీ. క ఇటీవలే మన శంకర వరప్రసాద్ గారు అనే సినిమాలో నటించింది. ఈ సినిమాలో చిరంజీవి అసిస్టెంట్ గా కనిపించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ బ్యూటీ తన అందాలతో అదరగొడుతుంది.ఇక ఇటీవలే మన శంకర వరప్రసాద్ గారు అనే సినిమాలో నటించింది. ఈ సినిమాలో చిరంజీవి అసిస్టెంట్ గా కనిపించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ బ్యూటీ తన అందాలతో అదరగొడుతుంది.




# 'మన శంకరవర ప్రసాద్ గారు' జోరు ఇప్పట్లో తగ్గేలా లేదు

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ రికార్డు కలెక్షన్లు సాధిస్తోంది. మెగాభిమానులకు నచ్చేలా మాస్ అంశాలతో పాటు ఫ్యామిలీ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉండడంతో సాధారణ ప్రేక్షకులు కూడా ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారు. దీంతో చిరంజీవి సినిమాకు రికార్డు కలెక్షన్లు వస్తున్నాయి. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన మన శంకరవరప్రసాద్ గారు సినిమాకు తొలి రోజే రూ. 84 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయి. ఇక నాలుగు రోజుల్లోనే రూ. 200 కోట్లను దాటేసిన ఈ మూవీ 5 రోజుల కలెక్షన్లకు సంబంధించి నిర్మాతలు అధికారిక ప్రకటన చేశారు. ఇప్పటివరకు ఈ మూవీ మొత్తం రూ. 226 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిందని మేకర్స్ పేర్కొన్నారు. అంతే కాదు రీజినల్ సినిమాల్లో ఇది ఆల్ టైమ్ రికార్డు అంటూ సరికొత్త పోస్టర్ ను విడుదల చేశారు మేకర్స్.ఇక ఓవర్సీస్ లోనూ మన శంకరవరప్రసాద్ కు రికార్డు కలెక్షన్లు వస్తున్నాయి. ఇప్పటికే నార్త్ అమెరికాలో 2.25 మిలియన్ల డాలర్క్ మార్క్ ను అధిగమించినట్లు నిర్మాతలు తెలిపారు. కాగా మన శంకరవరప్రసాద్ గారు సినిమా ఇప్పటికే అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ మార్క్ ఏరియాల్లో అదనపు షోలు వేస్తున్నానమని మేకర్స్ చెబుతున్నారు.రమణ గోగుల గుండు వెనక ఇంతటి కన్నీటి కథ ఉందామన శంకరవరప్రసాద్ గారు 5 రోజుల కలెక్షన్ల పోస్టర్..షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా మన శంకరవరప్రసాద్ గారు సినిమాను నిర్మించారు. చిరంజీవి సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార కథానాయికగా నటించింది. అలాగే విక్టరీ వెంకటేష్ మరో కీలక పాత్రలో మెరిశాడు. క్యాథరీన్ థెరీసా, సచిన్ ఖేడ్కర్, హర్షవర్ధన్, అభినవ్ గోమఠం, శరత్ సక్సేనా తదితరులు వివిధ పాత్రల్లో మెరిశారు. భీమ్స్ స్వరాలు సమకూర్చారు.

# షార్ట్ ఫిలిం కాంటెస్ట్ గెలిస్తే 10కోట్ల సినిమా చేసే ఛాన్స్



మంచు ఫ్యామిలీ హీరో విష్ణు ఇటీవలే కన్నప్ప సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఇక ఇప్పుడు ఆయన నెక్స్ట్ సినిమా కోసం అభిమానులంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. తాజాగా సంక్రాంతి సందర్భంగా అదిరిపోయే న్యూస్ చెప్పారు. హీరోగా సినిమాలు చేస్తూనే నిర్మాతగానూ రాణిస్తున్నారు మంచు విష్ణు. కాగా తాజాగా కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ అదిరిపోయే న్యూస్ చెప్పారు.. కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించే లక్ష్యంతో ఒక పోటీ పెడుతున్నట్లు అనౌన్స్ చేశారు మంచు విష్ణు.. ఈ మేరకు మంచు విష్ణు ఓ షార్ట్ ఫిలిమ్స్ పోటీని అనౌన్స్ చేశారు.

అతనంటే నాకు పిచ్చి.. నా గద నిండా ఆ హీరో ఫొటోలే : ఫోక్ డాన్సర్ నాగ దుర్గఅవా ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం కాంటెస్ట్ -- సీజన్ 1ను పేరుతో ఓ పోటీని ప్రకటించారు మంచు విష్ణు. ఈ మేరకు అవా ఎంటర్‌టైన్‌మెంట్స్ కీలక ప్రకటన చేసింది. ఈ షార్ట్ ఫిలిం పోటీలో పాల్గొనేవారుకనీసం 10 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిలిం తెరకెక్కించాలని తెలిపారు.ఆ ముద్దుగుమ్మకు పోటీ లేదు.. స్టార్ హీరోయిన్స్ కూడా ఆవిడనే ఫాలో అయ్యేవారన్న బాలయ్యకథ చెప్పడం, దర్శకత్వం టాలెంట్ ను బట్టి విజేతలను నిర్ణయించనున్నారు. ఈ పోటీలో గెలుపొందిన దర్శకుడుకి పది కోట్ల బడ్జెట్‌తో సినిమా తీసే అవకాశాన్ని నటుడు, నిర్మాత మంచు విష్ణు కల్పించనున్నారు. అర్హులైన దర్శకులను మెయిన్ స్ట్రీమ్ సినిమాల్లోకి తీసుకు రావడమే ఈ పోటీ ప్రధాన లక్ష్యం అని మంచు విష్ణు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను షేర్ చేశారు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com